# తానా పత్రిక

**Telugu Association of North America**

❖ Volume - 30 ❖ Issue - 10 ❖ December 2023






కవర్ ఫోటో
మెర్రీ క్రిస్మస్

TANA Elections-2023
10

అభాగ్యులకు వరం
తానా అన్నపూర్ణ
14



యండమూరి వీరేంద్రనాథ్
సీరియల్



వెన్నెల్లో ఆడపిల్ల - 2
38

శాంతి సద్భావనాయాత్ర
18




వంశీ - ఏవో కొన్ని
గుర్తుకొస్తున్నాయి



లాయర్ సుహాసిని-2
20

## ఇంకా...


Editorial ... 03

TANA President's Message ... 05

TANA Executive Committee ... 06

TAANNAA Board of Directors ... 07

TAANA Foundation ... 08

TANA Foundation Donation Form ... 12

కథ - కొక్కొరోకో!
- డా॥ నక్కా విజయరామరాజు ... 26

MyPoetic Moments
- *Madhu Mahita Maddukuri* ... 36

జ్ఞాపకాలు
తులసికోట - గోవ్యాఘ్ర సంవాదం
- ఎ. జగన్నాథ శర్మ ... 48

భయపెడుతున్న హీరోలు...
సినిమాలు ఆపేస్తున్న నిర్మాతలు
- జలపతి & శ్రీ అట్లూరి ... 51



## సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు!

డిసెంబరు నెల రావడంతోనే యావత్తు అమెరికా క్రిస్మస్ వాతావరణంతో కళకళలాడి పోతుంది. వీధులూ, ఇళ్లూ అలంకరణలతో మెరిసిపోతూ ఉంటాయి.

గత ఏడాదితో పోలిస్తే కోవిడ్ మహమ్మారి నుండి బయటపడి మామూలు వాతావరణంలోకి రావడం గొప్ప ఉపశమనం.

పత్రిక పరంగా కొన్ని రోజులు అటూ, ఇటూ అయినా ప్రతీ నెలా పత్రిక తీసుకు వస్తున్నాము.

ఒకప్పుడు, రెండు మూడు ఆర్టికల్స్ వేసేవాళ్లం; ఈ ఏడాది ఒక సీరియల్ నవల, సినిమా విశేషాలూ, వ్యాసాలు పెరిగాయి. చాలామంది చదువుతున్నారన్నది వాస్తవం.

అందుకే ప్రముఖ రచయితల రచనలు ప్రచురిస్తున్నాము.

చాలామంది అంతర్జాల మాధ్యమం ద్వారా పత్రిక బావుంటోందని తమ అభిప్రాయాలని చెబుతున్నారు. ఇది సంతోషకరమైన వార్త. ఏదో మొక్కుబడిగా కాకుండా, ఆసక్తికరమైన అంశాలతో పత్రికను వెలువరించాలని మా ప్రయత్నం.

చూస్తూండగా 2023 కొద్ది రోజుల్లో వెళ్లిపోతోంది.

జీవితాల్లాగనే కాలం కూడా వేగంగా పరిగెడుతోంది.

తానా పత్రిక పాఠకులకీ, అందరికీ కాస్త ముందుగానే 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు!

మనందరి ఆశలూ, ఆశయాలూ, ఈ కొత్త సంవత్సరంలో శుభప్రదంగా నెరవేరాలని ఆశిస్తూ...

అభినందనలతో...

**సాయి బ్రహ్మానందం**

# IT'S MY 20TH USA TAX SEASON!

**And If This is Your 1st Tax Season with**

**www.iLeadTax.com**

## As Part of Our Early Bird Offer, Pay Only $19.99 Per Tax Service!

**This Program is Valid Till 15 January, 2024**

**ENROLL NOW**

### Pay $19.99 for EACH:

- Federal Tax Return
- State Tax Return
- Local Tax Return
- FBAR / FATCA / ITIN

### Register Today:

- +1 8888-4-NANDA
- +1 234-HI-ILEAD
- www.iLeadTax.com
- iFile@iLeadTax.com

### Additional Charges Apply For:

- 1099 Filers with Schedule C
- Stock Traders with Schedule D
- Rental Property with Schedule E
- Household Employers Filing Schedule H
- Partnership / S Corp Owners Share of Income with Schedule K-1

**SIGN UP NOW**



**Nanda Kumar K V, EA CPB**
Founder & CEO | iLead Tax Group
https://www.linkedin.com/in/nandakumarkv/

iLead
Tax Accounting Xperts

**Daily Tax Tip on "iLead Tax LLC" YouTube Channel**

**SUBSCRIBE**

**Plan Your Taxes With iLead Without Waiting For Your Form W-2 And Know Your ABCDE(Adjustments, Benefits, Credits, Deductions, Exemptions)**

# President's Message



**NIRANJAN SRUNGAVARAPU**
*President*

తానాసంస్థ సభ్యులకీ, తానాపత్రిక పాఠకులకీ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు.

ఇంకో కొద్దిరోజుల్లో కొత్త సంవత్సరం 2024లోకి అడుగుపెడుతున్నాము. అందరికీ ముందుగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు.

మాతృ దేవోభవ, పితృ దేవోభవ, ఆచార్య దేవోభవ అన్నది భారతీయ సంస్కృతిలో ఎంతో విశిష్టత కలిగిన సాంస్కృతిక అంశం. ఆ ప్రేరణతోనే ఈ డిసెంబరు 18న వందే విశ్వమాతరం, అమ్మా-నాన్న-గురువు అనే వినూత్నమైన కార్యక్రమానికి తానా శ్రీకారం చుట్టింది.

ప్రపంచవ్యాప్తంగా 100 తెలుగు సంస్థలతో కలిసి దాదాపు 10 లక్షలమంది విద్యార్థులతో బృహత్తరమైన కార్యక్రమం విజయవంతంగా చేసాము.

అలాగే, ఈ డిసెంబరు 31న తానా రైతు కోసం, రైతు నేస్తం ఫౌండేషన్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో సాగునీటి, వ్యవసాయ సంబంధమైన కార్యక్రమం, డాక్టర్ ఖాదరవల్లి, రైతునేసం ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీ వెంకటేశ్వరరావుతో కలిసి ఒక కార్యక్రమం చేయబోతున్నాము. ఈ ప్రేరణతోనే 2024లో కూడా మరిన్ని కార్యక్రమాలు చెయ్యాలని ప్రణాళికలు తయారుచేస్తున్నాము.

ఈ నెలలో తానా సంస్థ కార్యవర్గ ఎన్నికలు జరుగుతున్నాయి.

తానా ప్రధాన కార్యవర్గం, ఫౌండేషన్ సభ్యులు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఎన్నికలు మొట్టమొదటిసారిగా **Electronic Voting** పద్ధతిలో నిర్వహిస్తున్నాము. సభ్యులందరూ తానాసంస్థ దీర్ఘకాలిక ప్రయోజనాలని కాపాడగలరనీ, తానా సంస్థ పేరు మరింత ఇనుమడింప జేయగలరనీ అందరికీ పేరు పేరునా విజ్ఞప్తి చేస్తున్నాను.

కొత్త సంవత్సరం 2024లో మరిన్నీ ప్రజాహిత కార్యక్రమాలు చెయ్యాలన్న ఆశయంతో ఉన్నాము.

అందరికీ మరోసారి - 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు!

మీ
నిరంజన్ శృంగవరపు

# TANA EXECUTIVE COMMITTEE - 2023-2025



**Niranjan Srungavarapu**
*President*



**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Trerasurer*

# TANA BOARD OF DIRECTORS - 2023-2025

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Murali Vennam**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*



**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*President, EC*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Past President, EC*




**Jayasekhar Talluri**
*Ex Officio Member*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*




**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*



**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*


# TANA FOUNDATION - 2023-2025



**Niranjan Srungavarapu**
*President*



**Sasikanth Vallepalli**
*Secretary*



**Srikanth Polavarapu**
*Treasurer*



**Vinaykumar Maddineni**
*Trustee (Non Donor)*



**Vidyadhar Garapati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee (Non Donor)*



**Purushotham Chowdary Gude**
*Trustee (Non Donor)*



**Srinivas Oruganti**
*Trustee (Non Donor)*


ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

Est. 1977
www.tana.org

# TANA Member Benefits








## Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates- Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:**
Corporate Account# 7901-4243-4
Upto 60% off

**Mattress Firm:**Corporate Account#13081634
Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928
10% Discount on All tires
Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956
15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634
15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246
15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285
25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM
Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776
Upto 30% off car parts and accessories
Tax Exempt



**Niranjan Srungavarapu**
TANA, President



**Ashok Babu Kolla**
TANA, Secretary

We believe members are heart for our organization and we will continuously strive to provide more benefits for our members. Should you have any questions regarding this benefits,

**Please feel free to call Ashok Kolla @ 1-270-293-0003**

# TANA ELECTIONS 2023

***"To identify and address social, cultural and educational NEEDS of North America Telugu Community in particular and Telugu people in general"***

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**

**26233 Taft RD, Novi, MI 48374 info@tana.org**

## ANNOUNCEMENT & SCHEDULE OF ELECTIONS

*Dear Members:*

*By authorization of the Board of Directors of the Telugu Association of North America (TANA), the Nominations and Elections (N/E) Committee will be conducting the organizational elections for the 2023-2025 term for the Executive Committee and 2023-2027 term for the Board of Directors and the TANA Foundation. On 11th Oct 2023, Maryland Montgomery County Circuit Court ordered the elections to be completed by Jan 25, 2024. The N/E Committee requests all members to cooperate in this effort and choose the future office bearers of TANA. Those who are interested to contest may send their applications by following guidelines properly. Application form and procedures enclosed.*

***Chairman***

**Kanakam Babu Inampudi**

***Members***

**Anjaneyulu Koneru, Raja Mutyala**

**Venkateswara Rao Kata, Raghavendra Choudary Vemulapalli**

***Conducted By***

**TANA Nominations/ Elections Committee**

**(Email: elections@tana.org)**

## NOMINATIONS/ ELECTIONS SCHEDULE

| | |
|---|---|
| Publication of Election Schedule | Tuesday October 31, 2023 |
| Last date for receipt of nominations | Thursday, November 16, 2023 |
| Approval of nominations/notification to candidates | Wednesday, November 22, 2023 |
| Last date for withdrawal of nominations | Thursday, November 30, 2023 |
| Publication/notification of final list of Nominations | Sunday, December 3, 2023 |
| Final day to submit Election Flyers | Wednesday, December 6, 2023 |
| Ballot mailing by USPS 1st class | Friday, December 15, 2023 |
| Last date by which ballots must be received | Wednesday January 10, 2024 |
| Ballot Counting | Saturday, January 13, 2024 |
| Certification/ Publication of election results | Sunday January 14, 2024 |

## OPEN POSITIONS FOR THE 2023-2025/27 ELECTION CYCLE

### *Board of Directors*

Three (3) Open Positions as follows - Four Year Term - 2023-2027
Non-Donor Director: Three (3) Positions
Donor Director: One (1) Position

### *Executive Committee*

Twenty Nine (29) positions as follows; two year term (2023-2025)

- Executive Vice President
- Secretary
- Treasurer
- Joint Secretary
- Joint Treasurer
- Community Service Coordinator
- Cultural Service Coordinator
- Women Services Coordinator
- Councilor - At large
- International Coordinator
- Sports Coordinator
- Regional Representative - New England
- Regional Representative - New York
- Regional Representative - New Jersey
- Regional Representative - Mid Atlantic
- Regional Representative - Capital
- Regional Representative - Appalachian
- Regional Representative - Southeast
- Regional Representative - North
- Regional Representative - Ohio Valley
- Regional Representative - Midwest
- Regional Representative - South Central
- Regional Representative - DFW
- Regional Representative - Southwest
- Regional Representative - North Central
- Regional Representative - Southern California
- Regional Representative - Northern California
- Regional Representative - North West
- Regional Representative - Rocky Mountains

*(Please refer Bylaws for geographical area associated with each Region)*

### *Foundation*

Seven (7) open positions as follows - Four (4) year term (2023-2027)
***Foundation Trustee:*** 4 Years term (Five positions)
***Foundation Donor Trustee:*** 4 Years Term (Two positions)

**Dr. Hanumaiah Bandla**
Chairman
Board of Directors - TANA

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



## HEALTH INSURANCE FOR IT COMPANIES

## BUSINESS INSURANCE

## VISITORS INSURANCE



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613

# అభాగ్యులకు వరం... తానా అన్నపూర్ణ

అన్నదానం అనేది మహాదానం. ఇది సనాతన ధర్మ సంప్రదాయంలో ముఖ్యమైన భాగం.

ప్రేమ, అంకితభావంతో వడ్డించి, అన్నదానం చేయడంవల్ల లభించే సంతృప్తి ఎందులోనూ కలగదని అంటారు. దాంతోపాటు ఏ దానానికి లేని ఫలితం ఈ అన్నదానానికి ఉంది. మనం ఆహారం లేకుండా జీవించడం చాలా కష్టం. అలాంటి ఆహారాన్ని దానంగా ఇస్తే వచ్చే ఫలితం కోటి గోవుల దాన ఫలితంతో సమానం అంటారు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాల్లో ముఖ్యమైన కార్యక్రమంగా నిలిచింది తానా అన్నపూర్ణ. ఆకలితో ఉన్న రోగులకు, వారికి సహాయంగా ఉండేవారికి, గర్భిణుల కోసం ఈ అన్నపూర్ణ ప్రాజెక్టును తానా ఫౌండేషన్ చేపట్టింది. తానా ట్రస్టీగా ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్న సురేష్ పుట్టగుంట ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. మెంటర్‌గా కూడా వ్యవహరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేషంట్లకు, వారికి ఆసరాగా ఉంటున్న సహాయకులకు అవసరమైన పౌష్టికాహారం అందించడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యం. ఈ ప్రాజెక్టు ప్రారంభించి రెండు సంవత్సరాలు అవుతోంది. విజయవాడ, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో తొలుత ఈ అన్నపూర్ణ ప్రాజెక్టును ప్రారంభించి పేషంట్లకు, వారికి సహాయకులుగా ఉన్నవారికి అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని తానా ఫౌండేషన్ ఇస్కాన్











ద్వారా చేస్తోంది. దాంతో తానా ఉద్దేశ్యం సరైన దిశలోనే అమలవుతుండటంతో ఈ అన్నపూర్ణ ప్రాజెక్టు బాగా పాపులర్ అయింది. ఎంతోమంది దాతలు ఈ కార్యక్రమానికి తమ వంతుగా తోడ్పాటును అందించి విరాళాలను ఇవ్వడంతో ఈ ప్రాజెక్టును విస్తరించారు. విజయవాడ, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు తెనాలిలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పేషంట్లకు, వారి సహాయకులకు కూడా అన్నదానం చేస్తున్నారు.

ఎంతో పరిశుభ్రమైన వంట గదులలో ఆహారం వండటంతోపాటు, ప్రతిరోజు భోజనంలో వెజ్ కర్రీ,




## HARE KRISHNA MOVEMENT INDIA

*Serving the mission of His Divine Grace A.C. Bhaktivedanta Swami Prabhupada*

Branch : #24, D.No : 40-9-89, Ground Floor, Sai Nagar, Near Benz Circle, Vijayawada - 520010, Ph : 0866-2489972
Regd. & Head Office : Sri Radha Vrindavan Chandra Mandir, Chhattikara Road, Vrindavan, Mathura District - 281121

### Certificate of Appreciation

Hare Krishna Movement India heartily congratulates TANA Annapurna team for completion of 2 years of its distributing the food in hospitals. Started in the year 15th Oct 2021 on the day of Dushera inaugurated in online in the old government hospital at Vijayawada.

We really appreciate the idea of serving needy at hospitals. As all of us know the people in government hospital are doubly impoverished and this meal for them acts as one good meal for entire day. Hospital Superintendents are very happy with this program serving to needy at hospital environment. They also sometimes come and verify the meal and appreciate the quality of the food served at TANA Annapurna counter. We really appreciate the TANA body and team members for taking all the efforts for raising funds for the entire year without stopping a single day.

In the mid-September 2021 TANA Annapurna team lead by Suresh Puttagunta has come with this wonderful idea of serving needy at hospital and selected us for the food preparation and distributing works. Initially we had a recursive meetings regarding the quality, price, menu, taste, beneficiaries, logistics and many more. With various inputs from both parties we concluded to kick start the program on 15th Oct 2021 with 200 meals every day for entire year (365 days) at Old Government Hospital Vijayawada. As funds are coming from TANA Annapurna, Hare Krishna Movement not had any anxiety for raising the funds. So, we could able to focus more on quality of food and taste. Immediately after great appreciation from people and hospital staff TANA Annapurna immediately started 2nd counter at Government Hospital at Tenali on 7th Dec 2021 with 100 meals a day. By this we reached 300 meals a day means 1,10,000 meals for entire year. After that TANA Annapurna decided to start in Guntur then on 26th Dec 2022 and started with 100 meals at Guntur ID (fever) Hospitals.

Till today TANA Annapurna stepped for 25 months and distributed around 2,50,000 meals to the needy people. We will appreciate the entire team for this great success and also hope to work hard for reaching more beneficiaries in different parts of Andhra Pradesh.

Thank You for the service of God & Mankind.

K. Venugopal

President,

Sri Vamshidhara Dasa,

Hare Krishna Movement India,

Andhra Pradesh Central Region.

Hare Krishna Hare Krishna Krishna Krishna Hare Hare Hare Rama Hare Rama Rama Rama Hare Hare

సాంబార్, లేదా పప్పు, రోటి పచ్చడి, పెరుగు, వైట్ రైస్, వాటర్ బాటిల్ ఇస్తున్నారు.

ఈ ప్రాజెక్టును విజయవంతంగా చేపట్టడంపై ఎంతోమంది సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తానా అన్నపూర్ణ ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న ఆహారం మంచి పోషకాలతో ఉండి తమ ఆకలిని తీరుస్తోందని చాలామంది పేషంట్లు, సహాయకులు చెప్పడం తానా సంస్థకు గర్వకారణంగా చెప్పవచ్చు. దాదాపు 26 నెలలపాటు నిర్విరామంగా ఈ అన్నపూర్ణ ప్రాజెక్టును చేయడం ద్వారా తానా కమ్యూనిటీసేవలో ఎంత ముందుంటుందో చెప్పవచ్చు.

ఈ సేవా కార్య క్రమాలలో భాగస్వాములు అవ్వాలనుకునే వారు, సాయం చేయాలనుకునే వారు తమను సంప్రదించవచ్చునని తానా ఫౌండేషన్ ట్రస్టీ సురేష్ పుట్టగుంట తెలిపారు.

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**

## తానా ఆధ్వర్యంలో

# శాంతి సద్భావనా యాత్ర

తానా ఆధ్వర్యంలో వందే విశ్వ భారతం పేరుతో వంద దేశాలలో సాగే శాంతి సద్భావనా యాత్ర బోట్స్వానా రాజధాని గబరోన్‌లో ప్రారంభించ బడింది. 2025లో జరిగే తానా మహా సభలలో ముగింపు సభ నిర్వహించ బడుతుంది.

ఈ కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా, వల్లాపురం గ్రామం లోని జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల విద్యార్థులు తానా ఆధ్వర్యంలో శాంతి సద్భావనాయాత్రను నిర్వహించారు.










# ఏవో..... కొన్ని గుర్తొస్తున్నాయి







వంశీ

## లాయర్ సుహాసిని 2

కుముదమ్, ఆనందవికటన్, ఇదయం పేసుగిరది, కుంకుమమ్ లాంటి చాలా ఫేమస్ తమిళ పత్రికల్లో కథలకి బొమ్మలేస్తున్న ఆర్టిస్ట్ ఆ జైరాజ్. ఈయన్లో ఉన్న ఒక లక్షణం ఏంటంటే, ఏ స్త్రీ బొమ్మ వేసినా ఆమెలో ఆ శృంగార కోణం కనపడేలా వేస్తాడు. మనాళ్లు మన బొమ్మల్ని ఆ పరిశీలనతో ఎంతవరకూ చూస్తారో తెలీదుగానీ, ఆ పరిశీలనాదృష్టితో ఎప్పుడో చూసేసిన వేమూరి బలరామ్‌గారు స్వాతిలో ఒకప్పుడొచ్చిన సరసమైన కథలకు ఆయన్తో బొమ్మలేయించడం మొదలెట్టేరు.

కార్టూనిస్ట్ జయదేవ్‌గారి ద్వారా పామ్‌గ్రోవ్ హోటల్లో నాకు పరిచయమైన ఆ జైరాజ్ ఒక బాల్ పాయింట్ పెన్ తీసుకుని ఎలాంటి అసభ్యతా లేని ఒక నగ్నమైన అమ్మాయి బొమ్మగీసి నాకు గిఫ్ట్‌గా ఇచ్చేరు.

ఇక్కడే లాయర్ సుహాసిని ఎడిటింగ్ జరుగుతున్నప్పుడు డెవలప్ అవుతున్న ఆ భార్యాభర్తల మధ్య ప్రేమని చూపించడం కోసం జైరాజ్‌గారితో బొమ్మలు గీయించి వాడేనుగానీ, అంతగా రిజిస్టర్ కాలేదు సినిమాలో. అందుక్కారణం నేను చేసిన స్పీడు కటింగు.

మొత్తం షేప్ అయిన సినిమా తాలూకు డబ్బింగ్ నేను రెగ్యులర్‌గా చేసే ఆ ఎగ్మూర్ సుజాతా డబ్బింగ్ థియేటర్లో గాకుండా రామానాయుడిగారి సురేష్ మహల్లో మొదలైంది. కాలికి సిమ్మెంటు కట్టుతో కుంటుకుంటూ వచ్చిన రాజేంద్రప్రసాద్ అతని అలవాటు ప్రకారం నిలబడే డబ్బింగ్ చెప్పి వెళ్తుంటే, "సారీ ప్రసాదూ! ఈ కాలు విరిగింది నా వల్లే," అన్నాను.

"భలేవారే," అనేసి కుంటుకుంటూ, కారెక్కెళ్లి పోయేడా ప్రసాదు.

మొన్న లేడీస్ టైలర్‌లో వేసిన ఆ కొత్త ఆర్టిస్ట్ సంధ్య కంఠం కంచు చెంబులో వేసి ఆడించిన రూపాయి బిళ్లలా మోగుతుంది. ఇప్పుడు డబ్బింగ్ చెప్పడంలో ముదిరిపోయిన మల్లిఖార్జునరావుని నేనే తిట్టూ తిట్టాల్సిన అవసరం ఉండటంలేదు. అంత బాగా పికప్ చేసేడు. ఆవేళ పొద్దుటే వచ్చిన సరిత, సుహాసిని కేరెక్టర్‌కి ప్రాణం పోసేసి అర్జంటుగా వెళ్లిపోయింది.

చాలా చురుగ్గా పని జరుగుతుండగా ఆ సాయంత్రం నా దగ్గరకొచ్చిన సౌండ్ ఇంజనీర్ శరవణన్, "ఒక గంటసేపు థియేటర్ మాకొది లెయ్యాలి మీరు," అన్నాడు.

"మాంచి స్పీడుగా పనవుతుంటే ఇదేంటండీ మాకీ బ్రేకు?" అన్నాను.

"హిందీ సినిమా డబ్బింగ్. నాలుగంటే నాలుగే బిట్లు. మళ్లీ రాత్రిఫ్లైట్‌కి బాంబే వెళ్లిపోతారా హీరోయిన్ గారు," అంటూ రిక్వెస్ట్ చేస్తున్నాడతను.

"ఎవరా హీరోయిన్‌గారూ?"

"రేఖ."

ఉత్సవ్ సినిమాలో బంగారపు ఆభరణాలు కుట్టిన ఆ కారునలుపు వస్త్రాన్ని వేసుకున్న రేఖ, నాట్యం చేస్తున్నట్టే సినిమా అంతా నడుచుకుంటూ వెళ్లిన రేఖ ఇప్పుడిక్కడికొస్తుందా?

చీకటిపడ్డాకా ఆగిన నల్లకారులోంచి తెల్ల చుడీదారేసుకు దిగి లోపలికొస్తున్న రేఖని చూస్తున్నాను.

అలా ఆమె థియేటర్లో కెళ్లేదాకా చూసి బయటికొచ్చేసి నాకు చనువున్న ఒక మనిషికి ఫోన్ చేసి ఇక్కడ జరుగుతున్నది చెప్పాను.

"ఆ రేఖ అంటే అంతిష్టమైనప్పుడు దగ్గర్లో ఉండి ఆవిడ్ని చూడకుండా ఇలా బయటెందుకు కల తిరుగుతున్నావూ?" అందా అవతలి మనిషి.

"మనికి చాలా ఇష్టమైన వాళ్లమీద ఆ గొప్ప ఆరాధనాభావం పోకుండా ఉండాలంటే ఇప్పుడు నేనున్నట్టు ఆళ్లకి దూరంగా వచ్చి నిలబడాలి," అన్నాను.

"ఎందుకూ?" అవతలి మనిషి ప్రశ్న.

"దగ్గర్లో ఉంటే ఆ మనిషి ఏ తప్పుడు కూతలు కూసినా, తప్పుడు పని చేసినా అది చూసిన నా అభిప్రాయం మారిపోవచ్చు. నా మనసు విరిగిపోవచ్చు."

"అవునా?"

"ఔను. చాలామంది విషయంలో నేనన్నట్టే జరిగింది. చాలా ప్రదేశాల విషయంలో కూడా. అందుకే నాకిష్టమైనవాటినీ, వాళ్లనీ దూరంనించే విని, చూస్తాను తప్ప దగ్గరకెళ్లను."

"నువ్వెంత దగ్గరగా ఉన్నా ఎవరిమీదన్నా నీ మనసు విరగకుండా మారకుండా ఉందా?"


"రమణమహర్షి బతికున్నప్పుడు చూసుంటే విరగకుండా ఉండేదేమో!"

"ఏమో వద్దు. బతికుండగా నువ్వు చూసి కూడా మనసు విరగని మనిషి పేరు చెప్పు?"

"చలం"

"ప్రాంతం?"

"అరకు. దానికంటే ముందు గోదావరి."



"బాగుంది... అయితే, ఇష్టాన్ని పదిలంగా ఉంచుకోడానికి నీ ఆలోచనిది. అంతేగదా?" అంటా ఫోన్ డిస్కనెక్ట్ చేసిందా అవతలి మనిషి.

*

డబ్బింగ్ తర్వాత సింకర్నైజేషనూ, ఫ్రేమ్ ట్రిమ్మింగూ అయ్యేక సినిమాని షేప్ చేసేను. ఆరార్ కంటే ముందు ప్రొజక్షన్ చూసిన సత్యంగారు, "బాగుంది. డ్రామా బాగా వర్కవుటయ్యింది," అన్నారు.

ఆ తర్వాత రోజు పొద్దుట నా దగ్గరకొచ్చిన ఈ సినిమా నిర్మాత జగన్మోహన్‌గారు, "సినిమా లెంగ్త్ బాగా ఎక్కువగా ఉంది. పన్నెండు వేల చిల్లర వచ్చే లాగ ట్రిమ్ చేస్తే మాకు బాగుంటుంది," అన్నారు.

ఆయన చెప్పినట్టే చేసేక ఆరార్ కోసం ఎస్పీ బాలసుబ్రమణ్యంగారికి చూపిస్తే, రెండురోజుల తర్వాతనించీ ఏవీఎమ్ స్టూడియోలో రీరికార్డింగ్ పని మొదలెట్టేరు మరి.

సినిమా ఫస్ట్ కాపీ వచ్చేక మళ్లీ చూసిన సత్యం గారు, "ఇదేంటీ డ్రామా ఫీల్ మొత్తం పోయిందీ?" అన్నారు.

"ప్రొడ్యూసరు లెంగ్త్ తగ్గించమంటే ట్రిమ్ చేసేను," అనేటప్పటికి, "అదీ అక్కడొచ్చింది... నాకైతే ఫీల్ మొత్తం పోడంతో డ్రైగా ఉంది...సినిమాలో చాలా తేడా వచ్చేసింది," అనుకుంటా కారెక్కెళ్లిపోయేరు.

ఆ సినిమా రిలీజు తర్వాత కూడా చాలా తేడా వచ్చేసింది.

బాగా రాత్రయ్యాక మా లేత నీలంరంగు ఫోను మోగితే లిఫ్ట్ చేసి, "హల్లో" అన్నాను.

తనే.

"ఏంటీ డల్‌గా ఉన్నావ్?"

ఆ పక్కనించి నవ్వు. "నేను వెయ్యాల్సిన ప్రశ్న మీరు వేశారు. నిన్న మా అరకులో బస్సెక్కి వైజాగెళ్లి రిలీజైన మీ సినిమా చూసొచ్చాను" అంది.

"బాగా తేడా చేసింది కదా?"

"కొత్తదనం ఎక్కడా లేదు. పోనీ, ఉన్నదేవన్నా హృదయాన్ని పట్టుకుందా అంటే అదీలేదు. అసలిలాంటివాటి జోలికెళ్లకండి ఫ్యూచర్లో. సినిమా చూస్తే..."

"వెంటాడే వేదన ఉండాలంటావ్?"

"అవును... అంశం ఏదన్నా సరే... అది మనసుని పట్టుకుని వెంటాడతా ఉండాలి. ఇది నాకు సంబంధించిన అభిప్రాయం."

అలా కాసేపు మాటాడాక ఆ కాల్ డిస్కనెక్ట్ అయ్యింది.



ఎంత రాత్రయినా నిద్రింక రాకపోవడంతో పుస్తకాల బీరువా దగ్గరకెళ్లేను. ఆ తర్వాత వీడియో కేసెట్ల రాక్ దగ్గరికి పాకి చేతికి దొరికిన ఓ కేసెట్ తీసుకుని వీసీఆర్‌లో పెడితే నాకిష్టమైన మెరిల్ స్ట్రీప్ ఉందా సినిమాలో. ఆవిడతోపాటు రాబర్ట్ డెనీరో ఉన్నాడు.

డెనీరోకి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మెరిల్ స్ట్రీప్‌కి కూడా పెళ్లయ్యింది. భర్త కొంచెం వయసుమళ్లిన వాడే. అనారోగ్యంతో అవస్థ పడ్తున్నాడు.

ఒకళ్లకొకళ్లు తెలీని ఆ మెరిల్ స్ట్రీపూ, డెనీరో ఆ క్రిస్మస్ రోజు సాయంత్రం లోకల్ ట్రైన్‌లో ప్రయాణం చేసేరు.

ఇక్కడ్నించి రోజూ ట్రైన్‌లో పొద్దుట ఉద్యోగాల కెళ్లి సాయంత్రాలు తిరిగొస్తున్నారు.

తన స్నేహితుడెవర్నో కలిసిన డెనీరో తొందర్లో నా భార్యా, నేనూ విడాకులు తీసుకోబోతున్నాం అన్నాడు. అలాగే ఎవరో ఫ్రెండ్‌ని కల్సిన మెరిల్ స్ట్రీప్ రేపొచ్చే పండగని నా భర్తతో కాకుండా ఇంకో మనిషితో సెలబ్రేట్ చేసుకుంటున్నాను అంటూ చెప్పింది.

ఆవేళ సాయంత్రం ఒక పుస్తకాల షాపులో కొన్న పుస్తకాలు ఒకళ్లవి ఇంకొకళ్లకి మారిపోయిన సంగతి ఇళ్లకెళ్లాకగానీ తెలీలేదు.

ఆ తర్వాత కలిసినప్పుడు పుస్తకాలు మార్చుకున్న ఆ ఇద్దరి మధ్య పరిచయం పెరుగుతా వస్తుంది.

నా భార్య ఇలాగంటే నా భర్త ఇలాగంటా ఒకళ్ల సంగతులొకళ్లు చెప్పుకుంటా సలహాలిచ్చుకుని సాల్వ్ చేసుకుంటా ఉంటుండగా బాగా దగ్గరైపోయే పరిస్థితి వచ్చేసింది.

భయపడి దూరంగా జరిగిపోయేరుగానీ మళ్లీ కలవాలన్న ఆరాటం. ఒక సందర్భంలో తనతో రైల్లో ప్రయాణం చేస్తున్న ఆ మేరీడ్ ఉమన్ గురించి చెబితే అతన్తో చాలా గొడవపడి వెళ్లిపోయిందా భార్య.

ఇటుపక్క ఇతని భార్య, అటుపక్క ఆమె భర్త విడిపోయేరుగానీ ఆ సంగతి ఇక్కడ ఒకళ్లకొకళ్లు చెప్పుకునే అవకాశం రాదు.

తెలుగుకి ఏమాత్రం పనికిరాని ఈ కథ. చూడ్డానికి బాగుందనిపించింది నాకు.

కానీ, ఇలాంటివి తీస్తే చూస్తారా?...

చూడరు...

ఇందాక తనన్నట్టు మనసుని పట్టుకుంటే ఎలాంటిదైనా చూస్తారు. ఎలాంటివైనా చదూతారు. అవును ఏభయ్యేళ్లు దాటిన శంకరశాస్త్రి సినిమాని ఎగబడి చూళ్లేదూ?

మనసుని పట్టుకుంటే థియేటర్ ఖాళీ అయ్యే దాకా చూస్తారు.

కానీ తియ్యడానికే నిర్మాత ఒప్పుకుంటాడు?

ఆలోచిస్తున్న నాకు ఎప్పుడు నిద్రపట్టిందో తెలీదు.

మర్నాడు పొద్దుట మొన్న లేడీస్ టైలర్ చేసిన స్రవంతీ మూవీస్ నించి ఫోనొస్తే బయల్దేరిన నేను వాళ్లకి చూసిన ఆ ఫాలింగ్ ఇన్ లవ్ సినిమా గురించి చెబుదామా అనుకుంటున్నాను.

సిట్టింగ్ రూమ్‌లో చాలామందున్నారు. వాళ్లతో పాటు కూర్చున్న సత్యంగారు, "హీరో ఒక డైనమిక్ మనస్తత్వం గల కుర్రోడయ్యా..." అంటూ ఆగేరు.

"నేనేదో చెప్పాలనుకుంటా వచ్చేను. మీరిప్పుడు కథ చెబుతున్నారా?" అన్నాను.

"అవును," అంటూ సిటీ కిల్లర్ అనే ఒక సినిమా క్లైమాక్స్‌ని తీసుకుని అల్లుకున్న కథ నాకు చెబితే విన్న నేను, "హీరో కారెక్టర్లో నిజంగానే డైనమిజం ఉంది అనిపిస్తుంది," అన్నాను.

"మాక్కూడా," అన్నారు రవికిషోర్‌గారు.

"అయితే... హీరో హీరోయిన్లు కొత్తవాళ్లైతే ఈ కేరెక్టర్లు ఫ్రెష్‌గా కనిపిస్తాయి," అన్నాను.

"కానీ మేం కార్తీక్, హీరా అనుకుంటున్నాం," అన్నారు కిషోర్‌గారు.

కాస్త ఆలోచించిన నేను, "ఎందుకో కొత్తవాళ్లయితేనే కేరెక్టర్లు బాగా ఎలివేటవుతాయి అనిపిస్తుంది," అంటూ లేచేను.

నా మాటమీదే రెండు రోజులు కిందామీదా పడి

చివరికి అలాగే... కొత్తవాళ్లతోనే చేద్దాం అన్న నిర్ణయానికొచ్చేసేం.

"పాటలు చాలా గొప్పగా ఉండాలి మరి," అని తమ్ముడు సత్యం అంటే, "అంతేగదా మరి!" అన్నారు మిగతావాళ్లు.

మహర్షి... అన్న టైటిల్ బాగుంటది అనిపిస్తుందన్నారు కిషోర్‌గారు.

నాక్కూడా బావుండటంతో, "ఇంక మహర్షి అనే మాటాడుకుందాం," అన్నానుగానీ, మొన్న చూసినా ఫాలింగ్ ఇన్ లవ్ సినిమా గురించే తెగ ఆలోచిస్తుంటే అంతకుముందు ఆలోచించినా *గాలికొండపురం రైల్వేగేటూ, నళినీ ఆంటీ నీకు ఫోనొచ్చింది* గుర్తుకొచ్చినియ్యి. అవునూ... వాళ్ల అనకాపల్లి వెళ్లిన ఆ గాలికొండపురం నిర్మాత సుబ్రమణ్యంరాజుగారే వయ్యేరూ? అనుకుంటుండగానే చూసిన సినిమా ఏదేదో అల్లరి చేసేస్తుంది లోపల.

ఈలోగా వచ్చిన పిఆర్ఓ కౌండిన్యతో, "ఈసారి సినిమా కొత్తవాళ్లతో," అన్నారు కిషోర్‌గారు.

"మొన్న తీసిన లేడీస్ టైలర్ కూడా కొత్తవాళ్లతోనే గదా?" అన్నాడు కౌండిన్య.

"దాంట్లో రాజేంద్రప్రసాద్, దీప, వై. విజయ లాంటోళ్లున్నారుగదా? ఇది మొత్తం కొత్తవాళ్లతో. పేపర్లో రాయండి," అనా నిర్మాతలనడంతో 'సరే' అంటూ లేచేడా కౌండిన్య.



అక్కడా సందడలా జరుగుతుండగా లేచి ఇంటికెళ్లిపోయిన నేను రాత్రి చూసిన సినిమా మళ్లీ చూస్తుంటే అసలు దానికేమాత్రం సంబంధించని కథొకటి పుట్టింది. చాలాసేపు కిందామీదా పడ్డాక పుట్టిన కథని నా చిన్నప్పుడు చూసిన రికార్డ్ డాన్సుల బాక్‌గ్రౌండ్‌లకి ఎడాప్ట్ చేసి 'శ్రీ కనకమహాలక్ష్మి రికార్డింగ్ డాన్స్ ట్రూప్... రాజమండ్రి' అని పేరెట్టేను. తర్వాత రోజు ఆంధ్రానించి రైలు దిగిన కొండూరి రామరాజుకి ఫాలింగ్ ఇన్ లవ్ చూపించేక నేననుకున్న కథ, టైటిలూ చెప్పేను.

"నువ్వు చూపించిన సినిమాకీ ఇప్పుడు చెప్పిన కథకీ సంబంధమేంటి?" అన్నాడు రామరాజు.

"ఆ ఇంగ్లీషు సినిమా చూసిన మూడ్‌లో ఆలోచిస్తుంటేనే ఈ రికార్డింగ్ డాన్స్ ట్రూప్ కథ పుట్టింది," అన్నాను.

"పిల్లకథ ఆలోచిస్తుంటే పుట్టిన తల్లికథలాగ ఏమాత్రం సంబంధం లేదు. ఇంకెవడికీ చెప్పకు," అంటూ లేచేడు.

'ఆడన్నదీ నిజమే. ఒక జరిగిందాన్నో, చదివిందాన్నో తల్చుకుంటుంటే వాటిలోంచి సంబంధంలేని ఇంకోటి పుట్టడం ఎన్నిసార్లు జరగలేదూ??' అనుకుంటుండగా ఆ హరితచిత్ర కేషియర్ అయిన శేషయ్య ఫోన్ చేసి , "మా నెల్లూరు కొత్త ప్రొడ్యూసర్లు సార్... మీరుగానీ వాళ్లకి సినిమా తియ్యడానికి ఒప్పుకుంటే లక్షరూపాయలు అడ్వాన్స్ ఇవ్వడానికి బయల్దేరి వస్తామంటున్నారు," అన్నాడు.

'లక్షరూపాయలు అడ్వాన్సా? నా జీవితంలో అంత పెద్దమొత్తం అడ్వాన్సా? ఇంతవరకూ తీసుకోలేదు,' అంటూ ఆలోచిస్తున్నానుగానీ, ఎందుకో డబ్బు ధ్యాస పెద్దగా లేకపోవడంవల్లో, డబ్బు గురించి ఆలోచించడం తెలీకపోవడంవల్లో తెలీదుగానీ ఆ శేషయ్యకి సరైన రిప్లై ఇవ్వలేదు నేను.

లేత నీలంరంగు ఫోను మోగింది.



అరకు నించా అని చూస్తే తిరిగి క్షేమంగా ఊరెళ్లి పోయానంటా ఆ రామరాజుగాడు.

'సరే' అంటా కట్ చెయ్యబోతుంటే, "కొంచెం ఆగు. నాకు చెప్పిన రికార్డ్ డాన్స్ బాక్‌గ్రౌండ్లో ప్రేమ కథ సీరియస్‌గా చెబితే బాగోదనిపిస్తుంది. కామెడీ చేసెయ్," అనేసి ఫోను పెట్టేసేడు.

*

మహర్షి అన్నపేరుతో సినిమా అంతా కొత్తోళ్లతో అంటా అన్ని పేపర్లలోనూ వచ్చేసేటప్పటికి ఆఫీసు కొచ్చేస్తున్నారు జనం. లోపల సిటింగ్‌రూమ్‌లో ఉన్న భరణి ఆ మహర్షి కథ మొత్తం చెబుతుంటే ఈ కథలో హీరోయిన్ సుచిత్ర కేరెక్టర్ గురించి ఆలోచిస్తా, "అసలా పేరు ఎందుకు పెట్టేరు," అన్నాను.

"రాస్తున్నప్పుడు బెంగాలీ హీరోయిన్ సుచిత్రా సేన్ గుర్తుకొచ్చిందండీ," అన్నాడు భరణి.

'ఈ సుచిత్ర, దేవదాస్‌లో పార్వతీ వాళ్లంతా ఒకటే. అనలవేం చెయ్యక్కర్లేదు కథలో. వీళ్ల కారణంగా హీరోను చేస్తారంతా,' అనుకుంటుండగా బయటికెళ్లొచ్చిన భరణి, "హాల్లో చాలామందొచ్చున్నారు... వాళ్లలో ఆ మూల నిలబడున్న డార్క్ గ్రీన్ షర్టతను బాగున్నాడు నాకు. ఓసారి మీరు కూడా ఓ లుక్కేసి రండి," అంటే లేచెళ్లేను.

ఆలివ్‌గ్రీన్ షర్టని టక్ చేసుకున్నతను నన్ను చూసి కొంచెం ముందుకొచ్చి ప్లెజంట్‌గా నవ్వేడు.

"మీ పేరేంటండీ?" అడిగేను.

"పాపారావు చౌదరండి... ఫ్రెండ్సంతా కుట్ట బాబు, క్రిష్ణబాబు అని పిలుస్తుంటారు," అన్నాడతను.

"మీ యాస చూస్తుంటే మా ప్రాంతం మనిషిలా గనిపిస్తున్నారు," అన్నాను.

"మా బావది మీ పసలపూడి కాలవ అవతలున్న చెల్లూరు. మాది మటుకు కాకినాడ నించి మామిడాడ వెళ్తుంటే మధ్యలో తగిలే కైకవోలు," అంటా నవ్వేడు.

అతన్నే చూస్తా ఆలోచిస్తుంటే ఇతను హీరో మహర్షికి కాదుగానీ ఎస్సై వేషానికి బాగుంటాడనిపించి మళ్లీ మళ్లీ చూస్తుంటే సన్నగా తెల్లగా ఉన్న మనిషొకడు లోపలికొస్తా కనిపించేడు.

అతన్నే రెప్పార్పకుండా చూసిన నేను, "మీ పేరేంటండీ," అన్నాను.

చాలా హుషారుగా నవ్వినతను చెప్పేడు తన పేరు-

"రవితేజ."

(ఐపోలేదింకా...)



కథ

* డా॥ నక్కా విజయరామరాజు

# కొక్కొరొకో!

"కొక్కురోకో.... కొక్కురోకో .."

చీకటి ఏసోబు ఇంటిమీదెక్కి అదేపనిగా కాకిడేగ కూస్తుంది.

పల్లెంతా మంచుదుప్పటి కప్పుకుంది. నులకమంచాల మీద, ఈతాకు చాపల మీద, అరుగుల మీద పడి దుప్పటో, గొంగళో, చిరుగుల బొంతలో ఒళ్లంతా కప్పుకుని జోగుతుంది పల్లె.

పశువులు కొస్టాల్లో ఎండుగడ్డిలో, కుక్కలు, పిల్లులు పొయ్యి గూళ్లలోని బూడిదలో వెచ్చగా మునగడ తీసుకున్నాయి.



'కొక్కురోకో!... కొక్కొరోకో!!'

కనగాల మసీదులో సాయిబు కూతేశాడు.

"సుదాకరమా...! రే! అబ్బాయ్ సుదబాబా..."

కుక్కిమంచంలో పడుకున్న ముసలావిడ ఒకటే గొనుగుడు.

జోరీగలాగా గుక్కపట్టి ఏడుస్తుంది పక్కింటి చెందరయ్య గుడిసెలోంచి చంటిపిల్ల పాలు లేక.

ఎదురింటి సుక్కమ్మ గొబ్బిరీనల చీపురుతో వాకిలూడుస్తా జుయ్యి జుయ్‌మని చీపిరిరాగం వినిపిస్తుంది.

"రేయ్ ! సుదా.. రే... సుధగా.. రేమొద్దొడా!" నులకమంచంనుంచి ముసలమ్మ గొనుగుతూనే వుంది.

గిలకబావిలో ఎవరో చేద వేసినట్టున్నారు! చెవులు కోసిన మేకలా గిలగిలా కొట్టుకుంటుంది గిలక.

"రేయ్ మొద్దోడా... పందిలా ఎంతసేపట్టా పక్కమీద పడి దొరులుతావురా? పోయిన్నిద్దర సాలు గానీ లెగిచ్చావరా... మొద్దు నాయాలా."

"అబ్బబ్బ ఆపి సావ్వే నీ కాకిగోల! కంటినిండా నిద్దరన్నా పోనిచ్చి సావ్వు. చీ... చీ... చీ... ఎదవ జల్మ," గుడిసెలోనే జేజికి కొద్దిదూరంలో నులకమంచం మీద పడుకున్న సుధ చికాగ్గా కసురుకుని అటు తిరిగి పడుకున్నాడు .

"రే! ఇప్పుడు దాకా గురకపెట్టింది సాలుగానీ ఇంక లేగవురా," ముసలావిడ ముసురులా విడవ కుండా వాగుతూనే వుంది.

"జేజా... ఓ జేజో! ఈడింకా లేగవ నేదా? నేపోతన్నాగానీ... ఆడు లెగ్గానే పెద్ద సావిడి దెగ్గిరికి ఎళ్లేనని సెప్పు."

బయట్నించి ఎవరో పిలుస్తున్నారు.

"యాడేడో తిరిగి తిరిగి దెయ్యాలు సిందేసే యాలకి కొంపకు తగలడ్డాడు. వణుకులయ్యిందిరా ఈ కొంప. సెపుతాలే! నువ్వు పొయ్యా పసాదా."

'ఏరువాకా సాగారో రన్నో సిన్నానా...'

ఈల వేసుకుంటూ వెళ్లిపోయాడు సుధ తోటి జీతగాడు ప్రసాదు.

'కొక్కురోకో... కొక్కురోకో...'

"కనగాల సాయిబు కూతేసి జాముసేప య్యింది... పేసాదు కమతంలోకి పోయి గెంట య్యింది. ఇంకెంతసేపు పొడుకుంటావురా మొద్దు నాయలా."

"పనికి పోయే నాకొడుకులు పోకండా తమ్ములు పెట్టీ సత్తారు. ఛీ! దీనెమ్మ బతుకు! సాయిబు కూతేశాడు... గురకాయిలు పొడిసినియి... ఎంసేపు కోడిపుంజు కూతేసింది... పక్కింటి ఏనోకు మూలిగేడు... గాడిది గుడ్డు పెట్టింది... గంగర పాసూ... అంటా ఇందాకట్నించీ చెవులో జోరీగలాగా ఒకటే నస."

"అనరా అను! పెద్దంతరం, సిన్నంతరం లేకుండా నోటికి ఎంతొత్తే అంత మాటను."

"ముందుగాల మా అయ్యా అమ్మా పొయ్యారు గానీ... నువ్వు పోవాల్సిందే ముసలిముండా!"

సుధ మంచం మీదే అటు తిరిగి గొణుక్కుంటు న్నాడు.



*ప్రముఖ కథకుడు, నవలా రచయిత డా॥ నక్కా విజయరామరాజు పుట్టి పెరిగింది గుంటూరు జిల్లా భట్టిప్రోలు. ఆ ప్రాంతపు జీవనాన్ని కళ్లకు కడుతూ 'భట్టిప్రోలు కథలు', 'మనవూరి కథలు' రాశారు. వివిధ పత్రికల కథల పోటీల్లో అనేకసార్లు బహుమతులు పొందారు. రెండు నవలలు రాశారు. బాపు-రమణలు అంటే ప్రాణం. వృత్తిరీత్యా వైద్యులు. నివాసం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్.*

"పోతాలేరా... పోతా. పోకుండా ఈడే బొడ్డు రాయిలాగా సిలేసుకుంటానేందీ?

కొత్త పెళ్లాం వచ్చిందిగా... ఇంక ఈ ముసలి ముండతో ఏం పని...? నీ పెళ్లాన్ని ఉతకాలాడిరానీ... ఏ నుయ్యో గొయ్యో సూసుకుంటాలేరా! ఈడమ్మ అమ్మ ఈడిని కనీ నా యెదానేసి పొయ్యారమ్మా! ఎలికంత గొల్లిగాన్ని తినీతినక ఏనుగంత చేసానమ్మా. అయినా అడ్డాలప్పుడు బిడ్డలుగానీ గెడ్డాలు, మీసాలొచ్చాక బిడ్డలా?"

కుక్కిమంచంలోంచి ముసిల్ది గొనుక్కుంటానే వుంది.

ఆమె గోలకి చిరాగ్గా లేచి మంచంమీద కూర్చున్నాడు సుధ.

కన్ను పొడుచుకున్నా కనబడనంత చీకటిగా వుంది. తలగడ కింద బీడికోసం తవుల్లాడాడు. బీడికట్ట చేతికి తగిలింది. కొద్దిసేపటికి కళ్లు చీకటికి అలవాటు పడ్డాయి. దండెం మీదున్న చొక్కా జేబులో అగ్గిపెట్టె తీసుకుని బీడి ముట్టించి గుండెలనిండా దమ్ము లాగాడు.

దగ్గు వచ్చింది. లేచి వెళ్లి కిటికీలోంచి కాండ్రిచ్చి వూసి వచ్చి కూకున్నాడు.




"నీ అయ్య కూడా ఇట్టాగే బీడీలు తాగి తాగి దగ్గు దమ్ము వచ్చి మంగళగిరి పెద్దాసుపత్రిలో చేరి దగ్గిదగ్గీ సచ్చాడు."

ముసిల్ది గొనుగుతూనే వుంది.

"గొంతులో దోమ దూరింది లేవే!"

లేచి లుంగీ సరిజేసుకుని దండెం మీదున్న కండువా తీసుకుని భూజా నేసుకుని బయటకొచ్చాడు సుధ.

ఒళ్లు విరుచుకుని పైకి చూశాడు.

ఆకాశమంతా బూజు పట్టినట్టుంది. పీచుపీచు తెల్లారతంది.

ఆకాశంలో ఎగురుతూ పిట్టలు ఆహార సేకరణకు బయలుదేరాయి.

గంపల్లోని కోళ్లు కీకర బేకరంటున్నాయి. కోళ్ల గంపలు లేపేసరికి రెక్కలు టపుటపా కొట్టుకుంటా కంపలంట లగెట్టినయి కోళ్లు.

'కొక్కురోకో!... కొక్కొరోకో!!'

చీకటి ఏసేపు గుడిసెమీద నుంచి కోడిపుంజు కూస్తూనే వుంది.

దానివైపు కోపంగా చూసి... ఇంటెనకకెళ్లి లుంగీ మోకాళ్ల పైకెగలాగి గొంతుక్కూకున్నాడు.

'హూ! ఒకటికి రెండుకు పోయినప్పుడే ఇంతానందం ఎందుకు పెట్టాడో దేవుడు,' అనుకుంటా లేశాడు.

"డొంకలో తాడిసెట్టంత ఎదిగావు. ఇట్టా గోడలు చండాలం చెయ్యకపోతే దూరంగా పోయి పోసుకో వచ్చుగా," చీకట్లో ఆడగొంతు ఖంగుమంది.

"నీవ్విడే వుండావా అప్పా? అయినా ఇంత పొద్దున్నే కొరివి దెయ్యంలా ఇక్కడేం జేత్తన్నావే?" అడిగాడు నవ్వుతూ.

గోడకు పిడకలు చరుస్తున్న పక్కింటి వజ్రమ్మ, "ఆ... నీకిట్టమని

పిడకరిసెలు సేత్తున్నాలేరా అల్లుడా!'' అంది పకపకా నవ్వుతూ. మాట మాటకు నవ్వుతుంది.

ఇంటి ముందుకొచ్చాడు.

పొయ్యిలో పడుకున్న నల్లకుక్క లేచి తోకూపుకుంటూ సుధ దగ్గరకొచ్చింది. దాని తల నిమిరాడు.

'కొక్కొరోకో... కొక్కురోకో!!'

పుంజు వంక కోపంగా చూసి... 'ఏసేపుమావ వూల్లో లేనపుడు పీక తెగకోస్తే గానీ దీని తిక్కా తిమ్మిర్రి అనగద,'నుకుంటా వేపచెట్టు దగ్గరకొచ్చి కొమ్మ వంచాడు. సాపయిన లేత పుల్ల ఇరిచి నోట్లో పెట్టుకున్నాడు.

వాకిలి ఊడుస్తుంది సుక్కమ్మ.

సుధను చూసి... "పెద్ద ఆసామి దెగ్గిర జీతగాడివి గందా! ఇప్పుడంటరా పనికి పొయ్యేది,'' అంది.

''నాటకం చూడ్డానికి పెద్దారం పోయాం పెద్దమ్మా. నాటకం బెంబాండంగా వుందిలే! నువ్వూ రావాల్సింది. పెసాదుగోడే నన్ను లాక్కెల్లింది,'' అన్నాడు వేపపుల్ల నములుతూనే.

''సరేలే సంబడం . నన్ను ఎవురు తీసుకెళ్తారయ్యా? మీపెద్దయ్య వుండగా సిల్మాలకు, నాటకాలకు తీసుకెళ్లేవోడు. ఆయన పోయాక నా బతుకు పిలిచే దిక్కూ తలిచే దిక్కూ లేకుండాపోయింది. ఈడు ఒక పట్టాన ఇంటి పొట్టున వుంటేనా? కొంపకి ఎప్పుడు వత్తాడో... పోతాడో ఆ బెమ్మదేముడుక్కూడా తెలవదయ్యే! ఇయ్యాల నేను నిద్దరలేసి చూసేప్పటికే పనికెల్లిపోయాడు. ఈ ఎండాకాలంలోనన్నా ఈడి లగ్గం సేసేస్తేగానీ చేతికి సిక్కడు. మీ అత్త వైపు ఏటవతల మంచిపిల్ల ఎవురైనా వుంటే చూడరా,'' అంది.

చూద్దాం అన్నట్టుగా తలూపి, నీళ్లగాబు దగ్గరకెళ్లి ముఖం కడుక్కున్నాడు. తలగుడ్డతో తుడుచుకుంటా ఇంటి తడిక దగ్గరకొచ్చి...

''జేజో... నే పోతాన్నా... ఉట్టిమీద కుండలో పున్నీళ్లుబువ్వ వుందిగానీ లేవగానే తినవే,'' అని చెప్పి బీడీ ముట్టిచ్చుకొని బయలుదేరాడు సుధ.

''జాగర్తయ్యా! ఎటూ బోకండా దొబ్బునరారే. ఇవ్వాలో రేపో పిల్ల వుతకాలాడుద్ది.''

''అట్టాగే.''

''అడి కడుపున ఒక కాయ కాత్తే కొంప నిలబడుద్ది. ఈడు పుటకలప్పుడే ఆసామి ఇంటో అబ్బాయి పుట్టాడు. సుధబాబు అని ఆ బాబుకి పేరు పెట్టుకున్నారు. ఆ పేరే ఈడికి పెట్టాడు ఈడి బాబు. ఆళ్లు గొప్పోల్లు మనం ఆళ్ల దగ్గిర జీతాలు, కూలీనాలీ సేసుకు బతికేటోల్లం మనకెందుకయ్యా ఇట్టాటి మంచి పేరులు అంటే.. 'సూడవే నాకొడుకు పెద్దపెద్ద చదువులు చదివి గొప్పోడవుతాడు,' అన్నాడుగానీ యామైయ్యింది? ఇప్పుడు ఈడు ఆళ్ల దొడ్డిలోనే జీతగాడయ్యాడు. పేరు పెట్టుకుంటే సరా...!'' పాత సంగతులు గుర్తు చేసుకుంది జేజి.

*

పిడకలు కొడుతున్న వజ్రమ్మ పనాపి వచ్చింది.

'రే! సుదా... ఇయ్యాలన్నా గూసింత ఉలవచారు తెచ్చిపెట్టరా. వారం నుంచి ఉలవచారూ చారు చారు అని కలవరిత్తుంది చిట్టి. దానికి ఏవిళ్లు. దానికేమన్నా సేసి పెడదామంటే మీ మామ వూళ్లో లేడు,'' అంది.

''ఇవ్వాళ తెత్తాలే అత్త. ఆడోల్లంతా రోజూ సావిడి కాడికే వచ్చి చేతిలో గిన్నె చేతిలో వుండగానే ఉలవచారు తన్నుకు పోతన్నారే,'' అంటూ వుసీగా నడుచు కుంటూ డొంకరోడ్డు పట్టాడు సుధ.

*

తూర్పున ఆకాశమంతా నారింజరంగు పులుముకుంది. నేనే దానికి రంగేసింది అన్నట్టుగా తాటితోపులోంచి తొంగి తొంగి చూస్తున్నాడు సూర్యుడు. జనసంచారం మొదలైంది. బాగా లేటయ్యిదే... అనుకుంటా నడక వేగం పెంచాడు సుధ. ఇది కొట్టానికి దెగ్గిరి దారి అనుకుంటా నడక వేగం ఇంకాస్త పెంచాడు. ఆ యాలప్పుడు పల్లెలోని ఆడవాళ్లు చెంబులు తీసుకుని ఈతతోపు వైపు

వెళతారు. అందుకే ఎంత పనిబడ్డా మగాళ్లు ఎవరూ ఆవేపుగా పోరు. అప్పుడు కల్లుదుత్తలు దించండానికి కూడా గౌడ్లు అటేపుగా రారు.

ఈతతోపులోంచి, 'గూ.. గు ... గూ.. గు.. గూ.. గు...' అంటూ ఒక గువ్వపిట్ట అదేపనిగా కూస్తుంది.

'పొరపాటు అయ్యింది... ఈ దారిని రాకుండా వుండాల్సింది,' అనుకుంటా తల వంచుకుని పెద్ద పెద్ద అంగలేస్తున్నాడు సుధ.

గూ...గూ.. గు... గు... గూ... గు... ఈతతోపు లోంచి గువ్వ కూస్తునే వుంది. గబగబా నడుస్తున్నాడు.

దేవరమాను దగ్గరకు రాగానే చిన్నతనంలో సంగతులు గుర్తుకొచ్చాయి. అక్కడికి రాగానే పిల్లలంతా చెడ్డీలు పైకిలాక్కుని జేబుల్లో గోలీలు గలగల మనకుండా గట్టిగా పట్టుకుని లగెట్టేవాళ్లు. ఆ చెట్టుమీద దెయ్యాలు, భూతాలు ఉంటాయనీ, అక్కడికి మనుషులు రాంగానే మీద దూకుతాయని చెప్పి భయపెట్టే వాళ్లు పెద్దోళ్లు. అందుకే అటేపు ఎప్పుడూ ఒంటరిగా పిల్లలు వచ్చేవాళ్లు కాదు. ఆలోచనల్లో వుండగా.. కాల్లో ముల్లు కసక్కన దిగబడింది. బొట బొట... నెత్తురు కారతుంది.

"అమ్మా!" అంటూ అక్కడే కూలబడ్డాడు సుధ. రెండు చేతులతో గట్టిగా కాలు పట్టుకున్నాడు. నెప్పికి కళ్లు బైర్లుకమ్మేయి. ఆకాశమంతా గౌడ్లుకారంలా వుంది. పంటి బిగువున ఎంతాపుకుందామన్నా నొప్పికి తట్టుకోలేకపోతున్నాడు.

'రాత్రి నాటకానికెల్లకుండా వుండాల్సింది. ఆ పసాదుగోడు నేను రానురా బాబూ అన్నా ఇనకుండా లాక్కెళ్లాడు. దీనెమ్మ ముళ్లు ఇప్పుడే దిగాలా!?' ఆలోచనలు ఒక్కతీరుగా లేవు. ఏదేదో గొనుక్కుంటు న్నాడు.

అప్పుడే దొడ్డికెళ్లి అటుగా వస్తుంది బుల్లెమ్మ.

"ఏందిరో ఆడాలు దొడ్డికెళ్లే కాడ తొండలా కాపు కాసేవు. ఏంది కత?"

బుల్లెమ్మ మాటలకు ఆలోచనల నుంచి బయటపడ్డాడు సుధ.

"రాత్తిరి పెద్దారం పోయి నాటకం సూసొచ్చాం పెసాదు, నేనూ. నిద్దర లేచేప్పుడుకి బాగా లేట య్యింది.. దగ్గర దారనీ ఇటు పోతంటే కాల్లో ముల్లు దిగింది అత్తా," చెప్పి బాధగా మూలిగాడు.

"తలకాయ కోసిన కోడికి కారినట్టుగా నెత్తురు కారతంటే గుడ్డపీలికన్నా సుట్టకుండా మన్ను తిన్న పాములాగా కూకున్నావేరా మొద్దోడా...?"

అంటూ చేతిలో చెంబు పక్కన పెట్టి అక్కడే చతికిలబడింది బుల్లెమ్మ .

సుధ కుడికాలి బొటనేలు గట్టిగా పట్టుకుంది. నెత్తురు కారటం ఆగిపోయింది.

తాడితోపు పైకి ఎగపాకాడు సూర్యుడు. నేల మీద పోయే చిన్నచీమ కూడా కనబడేత వెలుగు వచ్చే సింది. చీరకొంగు చించి కట్టు కట్టింది. మెడలో పసుపు తాడుకి వేలాడుతున్న మనిముల్లు తీసి ముళ్ల గుచ్చుకున్న చోటకెలుకుతుంటే గిలగిలలాడిపోయాడు సుధ.

"చీమ తలంత లేని ఈతముళ్లు తాటి సెట్టంత మనిషిని అతలాకుతలం సేసుద్దని అంటారందుకే!" అనుకుంటా రవికకు పెట్టుకున్న పిన్నీసు తీసింది. అటే చూస్తున్న సుధను గమనించి...

"రే! ముల్లు తీసేప్పుడు పచ్చనాకు చెట్టెంక చూత్తే నొప్పి తెలవదు," అంది బుల్లెమ్మ. చటుక్కున చూపు దేవరమాను ఆకులవైపు తిప్పాడు.

చిటారు కొమ్మన కాకిగూడు వుంది.

కాకి గూట్లో పిల్లలకు మేత పెడుతుంది.

సుధ కాలు వడిలో పెట్టుకుని ఎడంచేత్తో బొటన వేలు గట్టిగా పట్టుకుంది. కుడిచేత్తో మనిముళ్ల తీసుకుని ముళ్ల బయటకు తీసింది.

బాధతో పెద్దగా మూలిగాడు సుధ.

"ముళ్ల లోతుగా దిగిందిరా. దీన్నిట్టాగే వుంచితే చీకుడు పట్టి ఒక్కో పాలి వేలు తీసేయ్యాల్సి వత్తది," అంటూ లేచి చెంబు తీసుకుంది.

బుల్లెమ్మకు ముప్పై ఏళ్లు అటూ ఇటూగా వుండొచ్చు. ఒడ్డూ పొడుగు మామూలుగా వుంటది.

సామనసాయ రంగుతో వున్నా ఒక్కసారి చూస్తే గుర్తు పెట్టుకునే కలివిడిగల మనిషి .

ఊర్లో చుట్టుపక్కల వూర్లలో ఎవరికి ఎక్కడ ముల్లు దిగినా, గాజుపెంకులు, నత్తగుల్లలు గుచ్చుకున్నా ముందుగా గుర్తుకు వచ్చేది బుల్లెమ్మే!

నొప్పి తెలీకుండా సులిసూత్రంగా తీసుద్దని అంతా ఆమె దగ్గరికే వస్తారు.

"దేవుడు పంపినట్లు టయానికి నువ్వు రాబట్టి సరిపోయిందిగానీ, లేకపోతే ఈ పూట పనికి నాగా పెట్టాల్సి వచ్చేది అత్తా," అన్నాడు సుధ.

"ఈ పోసుకోల్లు మాటలకేంగానీ... కాలి ఏలికి తడి తగలకుండా సూసుకో. మాపిటేల పని నుంచి రాగానే మంగళంలో ఉప్పు వేపి బాగా ఏపి దాన్ని గుడ్డలో పోసి ఏలికి కట్టుకట్టుకో," అని చెప్పి వెళ్లిపోయింది బుల్లెమ్మ.

సుధ పశువుల కొట్టం దగ్గరకు వచ్చేప్పటికి పిల్లలు బడికి వస్తున్నారు.

గేదెలు, ఆవుల అంబారావాలతో గోలగోలగా వుంది.

పేరుకు బడేగానీ... అది యానయ్యగారి పశువుల కొట్టం. అదే మా వూరికి పెద్ద బడి. పొద్దున్నే గేదెలు పొలం పోగానే జీతగాల్లు దొడ్డి సుబ్బరంగా వూడ్చి పెడతారు. బడి పిల్లలు వచ్చి చదువుకుని, గొడ్లు మేతకు పోయి తిరిగి వచ్చే వేళకు వెళ్లిపోతారు.

అందుకే అంతా దాన్ని గొడ్లబడి అంటారు.

*

సుధ యానయ్యగారి పశువుల కొట్టం చేరేసరి మూరెడు పొద్దెక్కింది. ఎద్దులకు జనపనార కట్టలేస్తున్నాడు పసాదు. పేడ తీసి చెత్తాచెదారం పొలికట్టతో చిమ్మి పెంటపోగులో వేశాడు బాసి.

" ఏందిరా కుంటుతున్నావ్?" అన్నాడు చేసే పనాపేసి పసాదు.

"తొందరగా వద్దామని డొంక దారి నొత్తంటే ఈత ముల్లు గుచ్చుకుందిరా?" అంటూ దిమ్మ మీద కూకున్నాడు సుధ.

" ఈతముల్లా? అది మాదర్‌చేదు కదరా? దానమ్మ దాని జోలికెందుకెల్లావురా బాబూ! ఆర్నెల్లు గడువు అడిగి నా దెగ్గిరికి రామంటదంట," గవిడి గేదెను కుడితికి తోలుకెళుతూ అన్నాడు బాసి.

"ఈతకల్లు తాగటాని కెళ్లాడేమోలేరా," అంటూ నవ్వాడు సుబ్బారావు.

"ఆడు తాగడుగా."

"మరి ఎందుకింత లేటయ్యింది?"

"రాత్రి నాటకం చూడ్డానికి వెళ్లాం లేరా."

"చింతామణా, హరిశ్చంద్రా, బెమ్మంగారి నాటకమా?"

"పాలేరు నాటకంరా."

"పోయిన నెల భటిప్రోలులో యేశారు. భలే వుందంటగా?"

"అంత మంచి నాటకం ఈ జల్మలో సూడ లేదురా. బెంబాండంగా ఉందిరా."

"మనలాంటి జీతగాళ్లు బడికెళ్లి చదువుకుంటే



కలకటీర్లు అవుతారని బలేగా చూపిచ్చారులేరా."

"నిజంగా అట్టా జరుగ్గుదంటావా?"

"రే! ఇప్పుడు మన జిల్లాకు కలకటేరు ఎవరనుకున్నావురా?"

"తెలుసులేవో... కత్తి చెందరయ్యగోరు."

"ఆయంది ఒంగోలటగా?"

"కాదసే ఆ పక్కనే ఏదో పల్లెటూరు అంట."

"మరి ఆయన కూడా మనలాగే కూలీ నాలీ సేసుకుంటా గొడ్లను కాసుకుంటా బడికి పోయి చదువుకుని కలకటేరయ్యాడంటగా ? రాతిరి మేం చూసిన పాలేరు నాటకంలో సెప్పెరసే."

"రే! నిజంగా మనలాటి కులపోల్లుక్కూడా కలకటేర్లు వుజ్జోగాలు ఇత్తారంటావా?"

"అబ్బే! నూటికో కోటికో... ఇట్టాటి గమ్మత్తులు అప్పుడప్పుడు రాజకీయ నాయకులు చేసే పనిరా. మనలాంటి కులపోల్ల కళ్లనీళ్లు తుడవడానికన్నమాట."

"అన్నా నువ్వెన్నన్నా సెప్పు... తోటరాముడు రాజు కూతుర్ని పేమిచ్చటం, పెళ్లి చేసుకోటం, కోటలు డబ్బులు బంగారం కుప్పలు కుప్పలుగా రాలటం... కూలోడు కలకటేరు, మంతిరి, డాకటేరవటం అంతా సినిమాలు నాటకాల్లోనేరా."

"ఎందుకు కారురా... రాత్రి నాటకంలో అంతా కరస్ట్ అని ఇట్టా నిజంగా జరిగిందని రేపల్లె నుంచి వచ్చిన తాసిల్దారుగోరు చెప్పేడుగా."

"అబ్బా! అట్టయితే రేపు నుంచి ఇక్కడ పని మానేసి నువ్వూ బడికి పోరా. కత్తి చంద్రయ్యలాగా కలకటేరవుతావు."

"నరసింహం పంతులుకి చెప్పనా... బళ్లో జేరుచుకుంటాడు అరో తరగతిలో," అన్నాడు బాసి.

అందరూ గొల్లున నవ్వారు.

"రే! పని మానేసి గుడిపూడి జంగాల్లా ఏందిరా కూటికి గుడ్డకీ రాని ఈ పోసుకోలు మాటలు? బడి పిల్లలు వచ్చే యాలయింది కానీయండి," అంటూ గదిమాడు ఆ దొడ్లో పెద్ద జీతగాడు కొటేసు.

ఎవరి పనిలో వాళ్లు పడ్డారు.

"అడ్డమైన నాటకాలు, సినిమాలు చూసొచ్చి మీరిట్టా పనికిమాలిన కబుర్లు చెప్పుకోటం, రాతిరి నిద్ర చెరుపు, పొగులు పని చెరుపు. పెద్దయ్యగోరుగానీ చూత్తేనా... మీతోలు తీత్తాడు.

"రే! బాసిగా, రే సుబ్బిగా ఇద్దరూ ముందు బర్రెల్నీ దూడల్ని గుదికట్టకు మేతకు తోలుకు పొండి. తిరిగొచ్చేప్పుడు చెరొక కట్ట పచ్చిమేత కోసుకు రండి. రే! పసాదూ గిత్తలని బాడవకు తోలుకు పోదాం పదరా. ఇవ్వాళ దుక్కి దున్నాలి.

"రే సుధ! ఈత ముళ్లు గుచ్చుకుందిగా. ఈ పూటకి పొలం రావద్దులే. ఇక్కడే ఉండి గిత్తలకు ఉలవలు ఉడకెయి. చుక్కతోక గేదె మడి జారేసింది. రేపో మాపో ఈనేట్టుంది. జాగర్తగా చూసుకో. గవిడిగేద పాలు పిండి అమ్మగారికిచ్చిరా. అయ్యగారు కాఫీకి లేటవ్వుద్ది. అరే బడిపిల్లలు వచ్చే యాలయ్యింది..." అంటూ కోటేశు కసురుకుంటున్నాడు.

గేదెలు, దూడలు, ఆవులు గొడ్ల చావిడి గేటు దాటగానే బడిపిల్లలంతా బిల బిలమంటూ పావురాల్లాగా వచ్చేశారు. నాగళ్లు కట్టుకుని యెద్దులను, గిత్తల్ని ఎనక గేటు గుండా పొలం తోలుకెళ్లారు.

*

సుధ కాలు బాగా నొప్పి పెడుతుంది.

'రెండొకట్లు రెండూ... రెండు రెల్లు నాలుగూ...' పిల్లల గొంతులు పెద్దగా వినిపిస్తున్నాయి. ఆరో తరగతిలో ఈ గేదెల బడిలోనే చేరాడు. తనతోపాటు, సుబ్బారావు, పిల్లి బాసి, బక్కోడు, పెద్దరం నాంచారయ్య కూడా జేరారు. మా వీపుల మీద ఈత బెత్తాలు విరగ్గొట్టేవాళ్లు పంతులుగోర్లు. పంతుళ్ల దెబ్బలకు తట్టుకోలేక చేరిన నెలకే అంతా బడి మానేసి ఆసాముల దెగ్గిర జీతాలకు చేరారు.

తనకు చదువుకుందామని వుండేది కానీ... ఇంగ్లీషు, లెక్కలు ఒక్క ముక్కా అర్థమయ్యేది కాదు.

'మనకెందుకురా ఈ దిక్కుమాలిన సదువులు, పని కెళితే పావలో... బెడో ఇత్తారు,' అనేవాడు తాత. అయ్యకి నన్ను బాగా చదివిద్దామని, సర్కార్ వుజ్జోగం

చేపిచ్చాలని వుండేదిగానీ పాపం టీబీ జబ్బు చేసి తొందరగా చచ్చిపొయ్యాడు.

ఇప్పుడున్న పంతుల్లంతా నేను ఆరులో చేరినప్పుడున్నోల్లే!

బడిపిల్లల గొంతులు వినబడుతూనే వున్నాయి. పాలు తీసుకుని ఆసామి ఇంటికి వెళ్లాడు.

"కాఫీకి లేటయ్యిందని అయ్యగారు తెగ తిడతన్నాడురా... ఇంత లేటా?" అంటూ చేతిలో పాల గిన్నె విసురుగా లాక్కుంది అక్కడ వంటపని చేసే సరసమ్మ.

'అసలోళ్ల కంటే కొసరోల్లకే గోరోజనం ఎక్కువనుకుంటా,' పశువుల కొట్టానికి తిరిగి వచ్చాడు సుధ.

ఆ మాళీగేదె ఇంకెవ్వరిని దెగ్గిరికి రానీయదు. దానికి నన్నేం సెయ్యమంటారు? అది ఇంతప్పుడు నుంచీ నాకే మాలిమి అయ్యిందయ్యా. కాల్లో ఈత ముల్లు దిగితే నాదా తప్పు?

మా భూదేవికి అబ్బాయి పుడతాడో... అమ్మాయి పుట్టుద్దో. ఎవరు పుట్టినా బడిలో వెయ్యాలి. అక్కడ ఎట్టా వుందో? ఆడికి ఒక్కసారి కూడా పోలా. నాలాగా నా పిల్లల్ని గొడ్లంపటి చేలపట్టు తిప్పను, ఆసాముల దెగ్గిర జీతాలకు పెట్టను. మట్టి పిసుక్కునే పనికి మాత్రం అసలు పంపను. బడిలో జేరిపిత్తా. చదివినాక ఇంకా ఆల్లిట్టం. వుజ్జోగాలు చేత్తారో వూళ్లు ఏలతారో! పొలం దున్నటానికెల్లిన గిత్తలు తిరిగొచ్చే యాలకి ఉలవలు వుడకబెట్టాలి. ఇక్కడ కూకుంటే బడిపిల్లలు సదివేదంత ఇనబడుద్ది. బడికెళ్లి బాగా చదువుకున్నట్టయితే నేనూ నాటకంలో మల్లె కలకటీరుని అయ్యేవాన్నా!? ఆలోచనలు ఒక పట్టాన తెగటం లేదు.

ఉలవలు ఉడకబెట్టటానికి పిడకలదాలి వేస్తున్నాడు. దాలి బాగా అంటు కుంది. చేతిపంపు దగ్గర కుండలో నీళ్లు నింపి తీసుకెళ్లి దాలిమీద వున్న దబరాలో పోశాడు.

ఐదు ఒకట్లు ఐదు... ఐదార్లు ముప్పై. ఐదేళ్లు... ముప్పై ఐదు... దబారాలో నీళ్లు సలసల కాగుతున్నాయి. మూడు మానికలు ఉలవలు కొలిచి సలసలా కాగే దభరాలో పోశాడు. దాలి శగలు కక్కు



తూంది. ఉలవలు ఉడుకుతున్నాయి. వుడికే నీటి పై నుంచి నురగ పైకి తేలుతుంటే చెక్క తెడ్డుతో పైకి తేలింది తేలినట్టుగా నురగ తీస్తున్నాడు.

ఉలవలు తుక తుక ఉడుకుతుంటే కమ్మటి వాసన కొట్టం మొత్తం కమ్ముకుంది.

రోజా ఆ యాలకు నలుగురైదుగురు ఆడంగులు గిన్నెలు, చెంబులు, తపేలాలు, ముంతలు తీసుకుని ఉలవచారు కోసం గేటు బయట నిలబడతారు.

ఏడు మూల్లు ఇరవై ఒకటి...

ఏడు నాలుగులు... ఇరవై యెనిమిది...

ఉలవలు ఇంకా పగల్లేదు. ఇంకో నాలుగు పిడకలు దాలిలో వేశాడు. పైకి తేలుతున్న నురగను తెడ్డుతో తీస్తున్నాడు. తుకతుకా ఉడుకుతూ కోలాటం ఆడుతన్నాయి ఉలవలు.

బడికి హాంబెల్లు కొట్టారు. పిల్లలంతా గోల గోలగా అరుస్తూ ఇల్లకు పరిగెత్తారు.

ఉలవలు పొట్ట పిగిలినయి.

దబరా దించి వేడి ఉలవలు నీళ్ల బిందెలో పోసి, వులవను పరిచిన గోతాం పట్టమీద ఆరబోశాడు. గూసేపాగాక బుట్టలో పోశాడు. ఆవిర్లు కొట్టాం మొత్తం కమ్ముకున్నాయి. అబ్బా! వాసన ఎంత బావుందో. అందుకేనా గిత్తలు ఎగబడి తినేది! వాసన పసిగట్టినట్టు ఆ వేలకు పొలం వెళ్లిన గిత్తలు ఆవురావురుమని తిరిగొచ్చినయి. వాటికి కుడితి పెట్టి నీడపాటున కట్టేశాడు పసాదు.

''ఇంకా నువ్వు పోయి బువ్వ తినిరారా. ఉలవలు ఆరినాక గిత్తలకు దానా నే పెడతాలే,'' అన్నాడు పసాదు.

నీళ్ల బిందెలో పోసిన ఉలవచారు పెద్దగిన్నెలో వంచుకుని బయటికి వచ్చాడు సుధ. గేటు దగ్గర నిలబడ్డ ఆడంగులకు తలో సోల, గిద్ద వురాగ్గా ఉలవచారు పోసి మిగిలింది ఇంటికి తెచ్చాడు.

ఇంటి దగ్గరే వుంది వజ్రమ్మ అత్త జేజితో పాటు.

''రే! బూదేవి ఉతకాలాడిందిరోయ్. నీకు కూతురు పుట్టింది. అచ్చం మీ అమ్మలాగే ఉందంట! ఏటవతల నుంచి పొద్దున మనిషి వచ్చి చెప్పి పోయాడు. పొద్దు పొద్దున్నే వుతకాలాడిందంట! తల్లి పిల్ల బాగానే ఉండారంటలే!'' చెప్పింది వజ్రమ్మ అత్త నవ్వుతూ.

తెచ్చిన ఉలవచారుగిన్నె ఆమెకు ఇచ్చాడు.

జేజి సంతోషంగా వుంది. ముల్లుగర్ర గోడకానిచ్చి జేజి దగ్గరకొచ్చి కూసున్నాడు సుధ. వీధి దీపాలు ముట్టిచ్చి పోయాడు చాకలి సాంబయ్య.

కోళ్లు గూళ్లకు చేరుతున్నాయి.

ఇంటికి పక్కనున్న ముసలీ ముతక వచ్చి జేజి పక్కన జేరారు.

"జేజా ఈడికి కూతురు పుట్టిందిగా మాంచి కూర వండి పెట్టవే. నీ చేత్తో వండిన కూర తిని చానాల్ల య్యింది,'' అన్నాడు అప్పుడే పనినుంచి వచ్చిన పసాదు.

"ఈ ముసలోల్ల కూరలు మీకేం నచ్చుతయిరా? పెళ్లి చేసుకుంటే మంచి మంచి కూరలు వండి పెట్టుద్ది వచ్చే మనవరాలు,'' అని నవ్వింది జేజి.

పసాదు, సుధ బీడీలు ముట్టిచ్చుకుని మాట్లాడు కుంటున్నారు.

''అమాసకి కోసి కూర వండి పెడతాలేరా మనవడా,'' అంది నవ్వుతూ జేజి.

"మనందరం కోటేసుతో కల్సి పార్వతిలో ఆడే ఎంటీవోడి బొమ్మకు రేపెల్దాంలేరా,'' అన్నాడు సుధ.

ఈల వేసుకుంటూ వెళ్లాడు పసాదు.

ఆరాత్రి వజ్రమ్మ అత్త తెచ్చిన కోడిగుడ్డు కూరతో ఇద్దరూ తిన్నారు. కూరను తెగ మెచ్చుకుంది జేజి. మీ అమ్మ కూడా కోడిగుడ్డు కూర బాగా చేసేదిరా... మీ అయ్యకు గుడ్డుల కూరంటే చాలు, గిన్నెడు బువ్వ తినేవాడురా!'' అని అయ్యను గుర్తుచేసుకుంటూ... తనకోసం ఏమేమి కూరలు తెచ్చేవాడో చెప్పింది. మామూలుగా పొరుగిళ్లల్లో కూరలు నారలు జేజి అసలు మెచ్చుకోదు.

అన్నం తింటా బోలెడన్ని కబుర్లు చెప్పింది జేజి. ఇంత హుషారుగా జేజి ఎప్పుడూ లేదు. రాత్రళ్లా ఏవేవో లోల్లాయి పాటలు పాడతానే వుంది.

సంతోషంతో సుధకూ సరిగ్గా నిద్ర పట్టలేదు.

❖ ❖ ❖

'కొక్కురోకో... కొక్కురోకో...' కోడి కూతతో లేచి పశువుల కొట్టానికొచ్చాడు సుధ. అప్పటికే సుక్కతోక గేదె పెయ్యి దూడను ఈనింది.

"రే! ఇది తంతుందిగానీ... ముర్రుపాలు తీసి అమ్మగారికిచ్చిరా. ఇది నీకు మాలిమేగా," అని చెప్పి వెళ్లిపోయాడు కోటేశు.

ముర్రుపాలు దూడకు తాపిచ్చి, మిగిలిన పాలు తీసాడు. గంగిగోవులా తన్నకుండా నిలబడింది. తొలి చూలు గేదెలు, ఆవులు కొన్ని దగ్గరకు రానీవు. ముర్రుపాలు తీసుకెళ్లి అమ్మగారికిచ్చాడు.

"నిన్న నీకూ అమ్మాయి పుట్టిందంటగా! కోటేశు చెప్పాడులే. ఈ పాలు తీసుకెళ్లి జున్ను చేసుకుని అంతా తినండిరా," అంది నవ్వుతూ అమ్మగారు .

సుధ ముర్రుపాల గిన్నె తీసుకుని బడి ముందు నుంచి వస్తున్నాడు.

సూర్యుడు బాగా పైకి ఎగపాకాడు.

తొమ్మిదొకట్ల తొమ్మిది... రెండు తొమ్ముదులు పద్దెనిమిది...

మూడు తొమ్ముదులు... యిరవై ఏడు... బడి పిల్లలు ఎక్కాలు వల్లె వేస్తున్నారు. అక్కడికి రాంగానే బంధం వేసినట్టుగా కాళ్లు ఆగిపోయినాయి.

సుధను చూసిన లెక్కల మాస్టారు...

"ఎంటిరో ! ఈ పొద్దు నీ ముఖం వెలిగిపోతుంది. ఏంటి కత? మీ ఆవిడ ప్రసవించిందా?" అన్నాడు.

"అవునండీ... నిన్నే నాకు కూతురు పుట్టింది. దాన్ని మీ బడిలో చేర్చుకొని లెక్కలు, ఇంగ్లీషు బాగా చెప్పండి. మా అమ్మాయి బాగా చదివాక కలెక్టర్ కావాలి," అంటూ ముర్రుపాల గిన్నె పంతులుగారి కిచ్చాడు సుధ నవ్వుతూ.

పంతులుగారి ముఖం సంతోషంతో వెలిగిపోయింది. ❀


(జ్యోతిష్యరత్న)
శ్రీధర్ గురూజీ గారు

JMR

సెల్ : (+91)83281 86500
(+91)76618 40946



జ్యోతిష్యాలయం
(Astrologer)



విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్ళి, వ్యాపారం, వ్యవసాయం, రియల్ ఎస్టేట్, రాజకీయం, కోర్టు సమస్యలు, ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, సంతానం లేకపోవడం, మనశ్శాంతి, లక్ష్మి శాంతి, విడాకులు, శత్రుభయం, భార్య భర్తల మధ్య గొడవలు రావడం, నమ్మిన వ్యక్తులు దూరం కావడం లేదా మోసం చేయడం.

ఎటువంటి సమస్యలకైన 100 % పరిష్కారం చేయబడును.

❖ *Madhu Mahita Maddukuri*

# My Poetic Moments

As someone who grew up surrounded by the world of Indian storytelling, I have always been fascinated by the line between reality and imagination. As a young child, the first Kuchipudi dance performance I ever watched was a presentation of 'Krishna Sabdam' by three female dancers. In this piece, the dancer takes on the persona of a young woman who imagines the presence of Lord Krishna and poetically describes him in a multitude of ways. To this day, I vividly remember the feelings of enchantment and fascination I experienced as a child while watching the dancers' graceful and expressive movements. Looking back, I realize now that this experience was one of my earliest glimpses of the relationship between storytelling, art, and imagination. When I later became a dance student myself, and over the many years that followed, the process of attempting to explore various characters and stories through art continued to play an important role in my life.

Fifteen years later, I unexpectedly found myself drawn to a new form of art: poetry. In my final semester of college, I took a Contemporary Creative Writing Poetry class in which I was tasked with writing various poems over the course of several weeks. Among other topics, one of the themes we explored in this class was the role of myth and magic in everyday life, and how this relationship can be depicted through poetry. Through the poems I wrote for this class, I learned more about myself and the role that narrative tales have played in my own life, whether it was through dance, music, or stories. In the same way that dance allows me to explore various characters and stories through movement, poetry provided an opportunity to delve into specific moments in time through the voices of different characters. As I was writing, I realized that the lack of rules in free verse poetry gave me an opportunity to articulate hidden emotions and thoughts within myself which I had never before expressed.

The below poems are short excerpts from my final poetry portfolio for this class. When writing these poems, I was inspired by the idea that reality and fantasy often mirror each other, and in many ways, people in real life share experiences with characters from stories. I also imagined the act of stepping into a story as a form of entering a different world, often with its own characters who experience their own reality. Like the other art forms in my life, the process of writing poems pushed me to focus on stories and art as means of escaping from, making sense of, and embracing reality. Though I believe my poems have a long way to go before they can be considered finished products, for me, the process of writing poems continues to be a valuable form of expression and exploration of real life through stories.

## In The Nights

*I braid and re-braid my hair*
*and weave the flowers in*
*the ebony plait which*
*travels down the center of*
*my back, intertwined with*
*the white fragrance of jasmine*

*he will be watching today*
*I fasten the clasp of my*
*silver necklace and shiver*
*at its cold touch against the*
*warmth of my skin*
*at the river I wait for him,*
*picking flowers*

*but before I turn, I look for her*
*in the meadow behind the trees*
*when our eyes meet*
*she nods*

*go live my story*
*and I will live yours*

## Magic Lives In The Past

*but still on some days when I*
*remember to pause between the*
*splinters of each day*
*I can step past the jagged edges*
*and reach for the girl from*
*the old story*
*she sits by the riverside during the time*
*of the darkest nights*
*the moon illuminates the silver of her*
*necklace and waits*
*to witness the original tale*
*I watch her pick the flowers*
*one by one*
*the frayed thread of my pulse*
*grows stronger as her graceful fingers*
*weave each stem*
*so at home I search for streaks of silver*
*in the crevices of the sidewalk*
*and glimpses of shimmering*
*turquoise flowers*
*in the soggy grass as I walk to class*
*and when I step outside my apartment*
*at midnight, pools of*
*moonlight guide my silent feet*
*remembering my story*
*for another girl*



**మధుమహిత పుట్టి పెరిగింది అమెరికాలోనైనా తెలుగు సంగీతం, నృత్యం, సినిమాలపై మక్కువ ఎక్కువ. ఇంగ్లీషు పుస్తకాలు చదవటం, ఎప్పుడైనా ఏదైనా వ్రాయటం కూడా ఇష్టం. *Baylor College of Medicine, Houston*లో మొదటి సంవత్సరం చదువుతున్నారు.**

సీరియల్-2



# యండమూరి వీరేంద్రనాథ్

# వెన్నెల్లో ఆడపిల్ల



*జరిగిన కథ*

చదరంగంలో రష్యన్ ఆటగాడిపై గెలిచిన రేవంత్, స్వదేశానికి తిరిగి వచ్చాక, అతడిని అభినందిస్తూ ఓ అమ్మాయి ఫోన్ చేస్తుంది. పేరడిగితే కొన్ని క్లూలు ఇచ్చి కనుక్కోమంటుంది. తను పనిచేసే ఆఫీసులో కొత్త స్టాఫ్‌ని ఇంటర్వ్యూ చేసే బాధ్యత వహించిన రేవంత్ ఆ అమ్మాయి పేరు కనుక్కోవడానికి ఇంటర్వ్యూకి వచ్చిన వాళ్లకి ఆర్‌తో మొదలయ్యే పేర్లను ఎంత ఎక్కువ రాసినవారిని సెలెక్ట్ చేసి ఫైనల్ సెలక్షన్ కోసం బాస్ వద్దకు పంపిస్తాడు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన అమ్మాయి పేరు రామచిలుక.

## 3

దాదాపు నాల్గురోజుల వరకూ మళ్లీ ఫోన్ రాలేదు. మొదటిరోజు బాగా గుర్తొచ్చినా, తరువాత దాని గురించి మర్చిపోయాడు. నాలుగోరోజు సాయంత్రం పని ముగించబోతూంటే వచ్చింది.

ఆ అమ్మాయి ఏదో చెప్పబోతూంటే, ముందే రేవంత్, "మీరు నన్ను క్షమించాలి," అన్నాడు.

"ఎందుకు?"

"మొన్న ఫోన్‌లో అసభ్యంగా మాట్లాడాను."

ఆ అమ్మాయి కొద్దిసేపు మౌనంగా ఉండి, "అందులో ఆశ్చర్యం ఏమి ఉన్నది? ప్రతీ మనిషి లోనూ ఆమాత్రం కుతూహలం, అవతల వాళ్లని శోధించే గుణం ఉంటుంది. ముఖ్యంగా కళాకారుల్లో అది ఎక్కువ ఉంటుందని నా ఉద్దేశ్యం. ఉదాహరణకి నేను మీకు ఫోన్ చేశాను. '...ఎందుకు చేసింది? అందరిలాగే పేపర్లో వార్త చదివి ఊరుకోవచ్చుగా. ఫోన్ చేసి అభినందనలు చెప్పి పెట్టేయ్యొచ్చుగా. మొదటి అక్షరం చెప్పి ఎందుకు ఛాలెంజ్ చేసింది? దీని వెనుక ఆమె ఉద్దేశ్యం ఏమై ఉంటుంది?' ఇలాంటి అనుమానాలన్నీ మీకు కలుగుతాయి. ఆలోచనలు చాలా కోణాల్లో వెళ్తాయి. వాటిలో 'చిలిపితనం' వైపు వెళ్లాలన్న కోణం కూడా ఒకటి. ఆ అనుమానం కూడా తీర్చుకున్నారు. ఇదంతా నేను స్త్రీని అవటంవల్ల వచ్చిన చిక్కు."

రేవంత్ కంగారుపడి, "నా ఉద్దేశ్యం అదికాదు," అన్నాడు.

"మీది కాకపోతే మీ పక్కన కూర్చొని మీకు పేరందించిన మీ స్నేహితుడిది," అంది.

షాక్ తగిలినట్టయి, "నా ప్రక్కన స్నేహితుడున్నాడని మీకెలా తెలిసింది?" అనడిగాడు.

"టెలిఫోన్ లోనే 'ఫోనీ' అన్న శబ్దం నిక్షిప్తమై ఉంది. ఫోనీ అంటే ఫేక్ అని అర్థం కదా. శబ్ద కెరటాల్ని ఎలక్ట్రిక్ తరంగాలుగా పంపగల శక్తి, మీ బల్ల మీద అమాయకంగా కనబడే ఫోను మౌత్‌పీస్‌కి, ఆ గాలి తరంగాల్ని సౌండ్ వైబ్రేషన్స్‌గా మార్చగలిగే శక్తి నా రిసీవర్ డయాఫ్రమ్‌కి ఉన్నాయ్. మూడు నాలుగు అడుగుల దూరం నుంచి శబ్దాన్ని గ్రహించే అలవాటు ట్రాన్స్‌మీటర్‌కి ఉంది కాబట్టి అతడు మీకు దగ్గిరగా కూర్చున్నవాడై ఉంటాడు. ఇహపోతే మంచి పొజిషన్లో ఉన్న ఆఫీసర్‌కి మూడడుగుల దూరంలో కూర్చుని 'రసికప్రియ' అన్న పేరు అందించగలిగినవాడు నిశ్చయంగా అతడు స్నేహితుడే అయి ఉంటాడు. నా అంచనా కరక్టేనా?"

తమ మనసు లోతుల కుత్సిత చేదు నిజాన్ని ఆ అమ్మాయి అంత సూటిగా విప్పి చెబుతుందని అనుకోకపోవటంతో, అతడు అప్రయత్నంగా, "కరక్టే," అన్నాడు.

"థ్యాంక్స్," అన్నది.

"'రసికప్రియ' అని తప్పు చేశానేమో, అడ్వాంటేజి తీసుకుని లేకిగా ప్రవర్తించానేమో, అని ఈ మూడ్రోజులూ బాధపడ్డాను. మళ్లీ ఇలా ఫోన్ చేసి వివరణ ఇవ్వటం ద్వారా నా గిల్ట్ ఫీల్ పోగొట్టారు. థాంక్స్! కానీ ఒక్క విషయం నన్ను వప్పుకోనివ్వండి. నా స్నేహితుడు అలా మాట అందివ్వకపోయినా ఇంకో నాల్గయిదు సార్లు మీరు ఫోన్ చేసి ఉంటే నేనే సంభాషణని ఆ కోణంలోకి తీసుకువెళ్లి ఉండేవాణ్ణి. ఇది చెప్పటానికి సిగ్గుపడుతున్నాను. కాని లెట్ మి బి ఫ్రాంక్..." సిన్సియర్‌గా అన్నాడు.

"అబ్బాయికీ అమ్మాయికీ మధ్య స్నేహంలో ఎవరు ఏం ఆశించి స్నేహం చేస్తున్నారన్న ప్రసక్తి ఎప్పుడో ఒకప్పుడు వచ్చి తీరుతుంది. పద్దెనిమిదేళ్ల అడాల్సెంట్ కుర్రవాళ్ల స్నేహం... ఉద్వేగం, ఉత్సాహం, ఆతృత, ఆవేశం, సెంటిమెంట్లతో ఉంటుంది కాబట్టి వాళ్ల సంగతి వదిలెయ్యండి. మనమధ్య ఈ టాపిక్ ఇంత తొందరగా వచ్చెయ్యటం నాకు సంతోషంగా ఉంది. లేకపోతే భవిష్యత్తులో 'మాటిమాటికి ఫోన్ చేస్తున్న ఈ అమ్మాయి ఎలాటిదో ఓ విసురు విసిరి చూద్దాం,' అన్న మొగ మనస్తత్వం ముందు ముందు మీ మాటల్లో ఎప్పుడో ఒకప్పుడు కనబడి ఉండేది. మనసులో లేకపోవచ్చు. అది వేరే సంగతి. ఆ లేకితనం మీలో కనబడేసరికి, 'అరే నేను స్నేహంకోసం ఎన్నుకున్న మనిషి ఇలాటివాడా,' అన్న దురభిప్రాయం నాలో కలిగి ఉండేది. చూశారా ఎంత పెద్ద కమ్యూనికేషన్ గ్యాప్‌ని మనం కొద్దిలో తప్పించుకున్నామో."

ఆమె విశదీకరించిన విధానానికి అతడు ముగ్ధుడై, "నాకు మిమ్మల్ని చూడాలని ఉంది," అన్నాడు. అనేశాక తన తొందరపాటుకు చింతించాడు. అయితే ఆమె దాన్ని పాజిటివ్‌గా తీసుకుంది.

"తప్పకుండా కలుసుకుందాం రేవంత్," అని ఆగి, "...కానీ కొంతకాలం పోనివ్వండి, ఒకర్నొకరు నిజమైన స్నేహితుల్లా అర్థం చేసుకున్నాక అప్పుడు కలుసుకుందాం. ఒకటి మాత్రం నిజం. ఏదో చౌకబారు కథలోలా ఓ వారంరోజులు ఫోన్ చేసి చివర్లో మీ దగ్గర కొచ్చి, 'అహ్హ... ఇన్నాళ్లూ నీ కళ్ల ముందు తిరుగుతూ ఫోన్ చేసినా పట్టుకోలేకపోయావ్ చూశావా,' అనను. సరేనా," అంది.

అతడేదో చెప్పబోతుంటే జేమ్స్ లోపలికి వచ్చాడు. రేవంత్ ఫోన్ పట్టుకున్న భంగిమ గుర్తించి, "ఆ అమ్మాయేనా," అని అడిగి, అవునని రేవంత్ తలూపటంతో, 'ఈ అమ్మాయి మళ్లీ ఫోన్ చేస్తుందని నాకు తెలుసు,' అన్నట్టు నవ్వి, అతడి చేతిలోంచి ఫోన్ లాక్కొని, "హల్లో. బాగున్నావా," అని అడిగాడు.

అతడు ఏకవచనంతో సంబోధించటం వినగానే రేవంత్ ఉలిక్కిపడి రిసీవర్ వెనక్కి తీసుకోబోయాడు కానీ, అతడు ఇవ్వలేదు.

"బావున్నాను. మీరు?" అట్నుంచి వినబడింది. ఆ కంఠంలో రిటార్ట్ లేదు.

"ఎందుకీ టెలిఫోన్ భాగోతం? వచ్చి కలుసుకోవచ్చుగా," కవ్వింపుగా అడిగాడు.

"మీరు... కలుసుకోదగినంత గొప్పవాళ్లోకాదో తెలియాలిగా."

జేమ్స్ దెబ్బతిని, "అయితే ఎందుకిలా ఫోన్ చేసి టైమ్ వేస్ట్ చేసుకోవటం," అన్నాడు.

"స్నేహం చేద్దామని."

"చూడమ్మాయ్! నేను పది సంవత్సరాల్నుంచీ కార్టూన్లు వేస్తున్నాను. పత్రికల్లో ఎన్నోసార్లు నా పేరు పడింది. అమ్మాయిలు ఉత్తరలు వ్రాసి, 'మీతో పెన్ ఫ్రెండ్‌షిప్ చెయ్యాలని ఉందండీ,' అంటారు. బైదిబై నువ్వేం చదువుకున్నావ్?"

నవ్వు దాచిపెట్టిన ధ్వని. "టెన్త్ ఫెయిల్డ్."

"నీ హాబీస్?"

"స్టాంప్ కలెక్షన్, సినిమాలు చూడటం."

"నీ ఫేవరేట్ ఆక్టర్?"

"చింతకాయల గుండూరావ్."

"ఇంక నేను చెపుతాను విను. మా రేవంత్ ఎమ్.బి.ఎ. ఫస్ట్ రాంక్. చదరంగం ఛాంపియన్. స్టాంప్ కలెక్షన్లూ, ఫేవరేట్ ఆక్టర్ల ఫొటోలు దాచి పెట్టుకోవటం లాంటి పిల్లల అభిరుచుల్ని దాటి పదిహేను సంవత్సరాలైంది. వాడేమన్నా తోచక పుస్తకాలు చదివాడంటే అవి 'ఆసిమోవ్', 'ఆర్థర్ క్లార్క్' స్థాయికి తక్కువ ఉండవు. అలాంటి వాడితో నువ్వు ఏం స్నేహం చేస్తావ్? ఓ నెల తరువాత కలుసుకున్నా మీరే 'ప్లేన్'లో అంటే- ఏ స్థాయిలో మాట్లాడుకుంటారు? ఏ అనుభూతికి ఒకేలా 'వైబ్రేట్' అవుతారు?"

"నిజమేనండీ. మరెలా?" అమాయకంగా అడిగింది.

"అందుకని వెంటనే నువ్వు మా ఆఫీసుకొచ్చెయ్యి, కబుర్లు చెప్పుకోవచ్చు."

"అప్పుడు మాత్రం మా సంభాషణ ఏ 'ప్లేస్'లో... ఐ మీన్ ఏ స్థాయిలో జరుగుతుంది? ఆయన మాట్లాడే ఆసి... ఆసి... ఆసివెయివ్ విషయాలు నాకు తెలియవుగా."

"కనీసం నువ్వెలా ఉన్నావో తెలుస్తుంది. పచ్చిగా మాట్లాడుతున్నానని ఏమనుకోకు. కళాకారుడికి ఇన్స్పిరేషన్ ఇచ్చేది అందం ఒకటే. కనీసం నీకు 'అందం' అనే క్వాలిఫికేషనయినా ఉంటే మీ పరిచయం స్నేహంలోకి మారే వీలుంటుంది."

రేవంత్ ఒక్క ఉదుటున కుర్చీలోంచి లేచి, "జేమ్స్! ఏమిటిది? నీకేమైనా మతిపోయిందా?" అని అరిచాడు.


జేమ్స్ ఆ మాటలు పట్టించుకోకుండా, అటు వైపుంచి ఆమె చెప్పేది తాపీగా విని, "నిజమే! ఐయామ్ బ్రూటల్లీ ఫ్రాంక్. కానీ అంత్య నిష్ఠూరంకన్నా ఆది నిష్ఠూరం మంచిది కదా- అంటున్నాను."

"ఓ అమ్మాయితో స్నేహం చెయ్యాలంటే కేవలం ఆ అమ్మాయి అందాన్నే చూస్తారా..."

"సమానమైన తెలివితేటలుంటే మంచిదే. అది లేని పక్షంలో ఒకే రకమైన అభిరుచులు, లేదా కనీసం అందమైన ఉండాలి కదా. ఎదురుగా ఉన్న పది బొమ్మల్లో ఏదో ఒకటి తీసుకోవాలన్నప్పుడు మనం అందమైన దాన్నే ఎన్నుకోవటం సహజం కదా. నా దృష్టిలో ఎవరో, ఎక్కడో ఒకరిద్దరికి తప్ప... ఆడపిల్లలకి అందం తప్ప ఇంకే క్వాలిఫికేషనూ లేదు."

"జేమ్స్! జేమ్స్! జే! ఏమిటి నువ్వు మాట్లాడుతున్నది. ఫోన్ ఇలా ఇవ్వు," రేవంత్ అరిచాడు.

"మిమ్మల్ని చూస్తే జాలేస్తుంది," అన్నదా అమ్మాయి. "మీకున్న స్నేహితురాండ్రందరూ మీకు అమ్మాయిల మీదా, స్నేహం మీదా మంచి అభిప్రాయాన్ని పోగొట్టారు. నా ఊహ నిజమయితే మీకు తల్లీతండ్రీ లేరు. ఒకవేళ ఉన్నా వారితోగానీ, మీ ఇంట్లో ఇంకెవరితోనైనాగానీ, మీకు సత్సంబంధాలు లేవు. ఒంటరితనపు పెసిమిజం నుంచి జీవితపు సినిసిజం వైపు వెళుతున్నారు మీరు," మృదువుగా...




కానీ స్పష్టంగా, కష్టంగా ఉన్న ఆ మాటలకి జేమ్స్ మొహం నల్లగా పాలిపోయింది. అతను అచేతను డవటం చూసి రేవంత్ అతడి చేతిలోంచి ఫోన్ తీసుకుంటూ, "ఏమైంది?" అని అడిగాడు.

అతడు సమాధానం చెప్పలేదు కానీ అట్నుంచి, "చిన్న షాక్ ట్రీట్మెంటు ఇచ్చాను," అని వినిపించింది.

"మీరెవరో మీ పేరేమిటో నాకు తెలీదు. కానీ నా స్నేహితుడి తరపున క్షమాపణ వేడుకుంటున్నాను. క్షమించండి," అన్నాడు రేవంత్.

"అతడన్నదాంట్లో నాకు తప్పేం కనపడలేదు. మీరు ఇంటర్నేషనల్ ప్లేయర్. మీతో స్నేహం చేయాలని చాలామంది ఆశ పడవచ్చు. నేను నా స్టాండర్డ్ కూడా ఆలోచించుకోవాలిగా. మీరేమో హెమింగ్వే నుంచి జాపాల్ సార్త్రే వరకూ చదివినవాళ్లు. నేనేమో ఇంట్లో అష్టాచెమ్మా ఆడుకునేదాన్ని. నేను వచ్చి, 'నాతో స్నేహం చెయ్యండి. ప్లీజ్,' అంటే మీరు ఇబ్బందిలో పడిపోరూ. స్నేహం సమానస్థాయిలో ఉండాలి కాబట్టి మీ తెలివితేటల్ని నా అందంతో ఈక్వలైజ్ చెయ్యాలని మీ స్నేహితుడు సలహా ఇస్తున్నాడు."

రేవంత్ బాధగా, "మీరు వేళాకోళం చేస్తున్నారు. మమ్మల్ని క్షమించమన్నాగా," అన్నాడు.

"నేను వేళాకోళం చేయటం లేదు రేవంత్. మీ స్నేహితుడి మనస్తత్వం చెపుతున్నానంతే."

అప్పటివరకూ తనలో తనే ఏదో ఆలోచిస్తూ మౌనంగా ఉన్న జేమ్స్, "నాకోసారి ఫోన్ ఇవ్వు," అన్నాడు. అతడి కంఠంలో కదలాడిన ఆర్తికి రేవంత్ విస్మయం చెంది ఫోన్ అందించాడు.

"అయామ్ రియల్లీ సారీ సిస్టర్," అన్నాడు జేమ్స్.

ఆమె కెవ్వున అరిచినంత పనిచేసి, "ఇదేమిటి ఉన్నట్లుండి చెల్లెల్ని అయిపోయాను," అంది.

"నో జోక్స్. నేను సిన్సియర్‌గా చెపుతున్నాను."

రేవంత్ అతడి నుంచి మళ్లీ ఫోన్ లాక్కొని, "వాడు చెబితే ఇక అదంతే. ఎందుకంటే వాడి నోటితో వాడింత వరకూ ఏ అమ్మాయిని సిస్టర్ అనలేదు. మీరు వెంటనే ఒప్పేసుకోండిక," అన్నాడు.

"సరే."

"థ్యాంక్యూ, కానీ నాదొక అనుమానం," అన్నాడు రేవంత్.

"మళ్లీ ఏమిటి?"

"రసికప్రియ అంటూ మిమ్మల్ని మరీ దారుణంగా అవమానం చేశాం. మావాడు మిమ్మల్ని ఏకవచనంలో సంభోదించాడు. ఇద్దరి మధ్యా చాలా ఘాటయిన సంభాషణ జరిగింది. అయినా మీకెందుకు కోపం రాలేదు?"

"నాకు కోపం రావటం మానేసి దాదాపు ఆర్నెల్ల య్యింది."

"అదేమిటి? ఎందుకు?"

"ఈ ఒక్క ప్రశ్నకి సమాధానం మనం కలుసు కున్నప్పుడు చెబుతాను రేవంత్. నన్ను బలవంతం పెట్టకండి," ఆమె కంఠం వణికింది.

అతడు మాట మారుస్తూ, "ఇంతకీ మనం కలుసుకునేదెప్పుడు," అని అడిగాడు.

"కలుసుకోవాలనుకుంటే ఈరోజే కలుసు కోవచ్చు. నేనే ఫోన్ నుంచి మాట్లాడుతున్నానో కనుక్కుంటే..."

రేవంత్ హుషారుగా, "'ఎక్కణ్నుంచి మాట్లాడు తున్నారు?" అని అడిగాడు.

"పబ్లిక్ ఫోన్ నుంచి."

"మరెలా కనుక్కోవటం?" దిగులుగా అడిగాడు.

పాత చర్చ మర్చిపోయి జేమ్స్ కూడా ఉత్సాహంగా వినసాగాడు.

"నేను ఇక్కడే మరో రెండు నిముషాలు ఉంటాను. ఈ లోపులో నేనిచ్చే హింట్స్‌తో ఈ నెంబరు కనుక్కొని, తిరిగి ఫోన్ చేస్తే వెంటనే మీ ఆఫీసుకొస్తాను. పేరెలాగూ కనుక్కోలేకపోయారు. కనీసం నెంబరు కనుక్కోండి. వెంటనే కనుక్కుంటే ఓ అందమైన అమ్మాయితో ఈ సాయంత్రం టీ త్రాగొచ్చు."

"ఏమిటా హింట్స్? తొందరగా చెప్పండి," కాగితం, కలం తీసుకుంటూ హుషారుగా అన్నాడు.

"ఈ టెలిఫోన్ నెంబరు ఆరంకెల సంఖ్య. మొదటి అంకె కన్నా రెండోది రెండెక్కువ. రెండో అంకె కన్నా మూడో అంకె మూడెక్కువ. మూడు నాలుగు అంకెల మధ్య తేడా ఎనిమిది. నాలుగో అంకెని రెండు పెట్టి గుణిస్తే అయిదో అంకె. దాన్ని రెట్టింపు చేస్తే ఆరో అంకె... క్విక్ ఇంక రెండు నిముషాలే టైముంది," ఫోన్ పెట్టేసింది.

రేవంత్ కాగితం వైపు చూస్తూ, "ఎలా? నాకేం అర్థంకావటం లేదు" అన్నాడు. అప్పటికే అరనిమిషం గడిచింది. ఇంకా ఒకటిన్నర నిముషమే ఉంది.

"మనల్ని ఏడిపించటానికి రాని లెక్క చెప్పిం దేమో," అన్నాడు జేమ్స్.

"అలా అనుకోను. ఆ అమ్మాయి తెలివయిన దాన్లానే కనబడుతోంది. ఇందులో ఏదో హింట్ ఉంటుంది," అంటూ వ్రాసుకున్నది చదివాడు.

"మొదటి అంకె కన్నా రెండోది రెండక్కువ. రెండో దాని కన్నా మూడోది మూడెక్కువ. మూడో దానికి నాలుగో దానికి తేడా ఎనిమిది," అంటూ ఏదో స్ఫురించినట్టు ఆగిపోయి, చప్పున తలెత్తి జేమ్స్ వంక చూశాడు.

జేమ్స్ అతడి వైపే చూస్తున్నాడు. రేవంత్ సాలోచనగా, 'రెండు అంకెలమధ్య తేడా 'ఎనిమిది' అంటే... ఆ అంకెలు '1'9గానీ, '91'గానీ అయ్యుండాలి. వేరే మరొకటి అవటానికి లేదు," అన్నాడు.

జేమ్స్, “యురేకా,” అని అరిచాడు.

“సంఖ్యలు 1-9 కావు. నిశ్చయంగా 9-1 అయ్యుండాలి,” అన్నాడు రేవంత్.

“ఎలా చెప్పగలవు?”

“నాలుగో అంకెకి అయిదోది రెట్టింపుకదా. నాలుగో అంకె 9 అయితే అయిదోది పద్దెనిమిది అవ్వాలి. తెలిఫోన్లో అది సాధ్యం కాదుగదా” అని లెక్క కట్టి, “ఎక్సలెంట్. వచ్చేసింది,” అంటూ రేవంత్ కాగితం మీద, ‘469124,’ అని వేశాడు

ఇంకా అరనిముషమే ఉంది. మిషన్‌లాగా వంగి ఒక్కొక్క నెంబరే డయల్ చేసేడు.

అవతలి వేపు రింగ్ అవుతున్న చప్పుడు. ఆ పై ఎవరో ఎత్తిన ధ్వని.

జేమ్స్ ఆత్రంగా చూస్తున్నాడు. రేవంత్ స్నేహితుడి వైపు గర్వంగా చూసి, కంఠం నాజూగ్గా మార్చుకుని స్వీట్‌గా “హల్లో... చూ..సే..రా గెల్చాను,” అన్నాడు.

జేమ్స్ ఊపిరి బిగబట్టాడు. మాట్లాడుతున్న రేవంత్ మొహం వాడిపోయింది.

“ఏమైంది,” అడిగాడు జేమ్స్.

“గొర్రె మార్కు చుట్టల కంపెనీ అట,” ఫోన్ పెట్టేస్తూ అన్నాడు. జేమ్స్ తెల్లమొహం వేసి చేతిలో కాగితాల వంక చూసుకున్నాడు. అంతలో ఫోన్ మ్రోగింది.

రేవంత్ ఫోన్ ఎత్తగానే, “నేనూ,” అందా అమ్మాయి. “నెంబరు కనుక్కోలేకపోయారా?”

“కనుక్కున్నాం కానీ, ఆ నెంబర్లో మీరు లేరు.”

“ఏమిటా నెంబరు.”

“469124.”

“తప్పు.”

“మరి.”

“358000.”

రేవంత్‌కి ఆమె చెప్పిన అంకె ఒక క్షణం అర్థం కాలేదు. కాగితం మీద వేసుకుని అయోమయంగా దాని వైపే చూసి, “ఇది అన్యాయం,” అని అరిచాడు.

అవతల్నుంచి చిన్న నవ్వు.

“ఏమిటి అన్యాయం?”

“నాలుగో సంఖ్యకి అయిదో సంఖ్య రెట్టింపు అన్నారు.”

“అవును, సున్నాని రెండుతో హెచ్చవేస్తే సున్నాయేగా.”


రేవంత్ పళ్లు బిగించి కోపంగా, “ఇది మమ్మల్ని తప్పుదారి పట్టించటం,” అన్నాడు.

ఆమె మాత్రం తాపీగా అన్నది. “చూడండి మిస్టర్ రేవంత్. మీరు ఇంటర్నేషనల్ ప్లేయర్. చదరంగంలోనే అంతర్లీనంగా మాథ్మాటిక్స్ కలిసి ఉంటాయని మీకు నేను చెప్పక్కర్లేదు. ఏ పావు ఎన్ని ఎత్తుల్లో ఏ గడి చేరుకుంటుందో మీరు నిరంతరం లెక్కలు వేసు కుంటూనే ఉండాలి. అన్నిటికన్నా క్లిష్టమైంది గుర్రం. దానికున్నన్ని కాంబినేషన్స్ ఇంకే పావుకీలేవు. అన్ని రకాలుగా ఎత్తులు వేయగలిగిన మీరు 9-1 ఆలోచించారు తప్ప 8-0 ఆలోచించలేదంటే అది విచారకరం.”

రేవంత్‌కి ఏం మాట్లాడాలో తెలియలేదు. “మీరు చెప్పింది కొంతవరకూ కరక్టే,” అన్నాడు.

“ఇప్పటికి మీకు రెండు హింట్స్ ఇచ్చాను. పేరూ కనుక్కోలేకపోయారు. నెంబరూ కనుక్కోలేక పోయారు.”

“నెంబరు సర్లెండి. పేరు మరీ అన్యాయం. కేవలం ఒక్క అక్షరంతో ఎవరూ కనుక్కోలేరు.”



"ఎందుకలా అనుకుంటున్నారు?"

"ఓ ఎనభై దాకా మామూలు పేర్లు చెప్పాను. అయినా అందులో మీది లేదంటే అది చిత్రాతి చిత్రమైన పేరయి ఉంటుంది. మానవమాత్రుడెవరూ కనుక్కోలేరు."

అట్నుంచి చిన్న నవ్వు. "ఎటువంటి చిత్రమైన పేర్లు మీరు ఊహిస్తున్నారు మిస్టర్ రేవంత్?"

"రాష్మోకా... రంబాహో... సాంబా...?"

పడి పడి నవ్వుతున్న ధ్వని కెరటాలు కెరటాలుగా.

"మీరు భలే మాట్లాడతారు రేవంత్. అయినా నా పేరు మీ పేరంత అందమైనదీ, చిత్రమైనదీ కాదులెండి."

రేవంత్ గర్వంగా తలూపేడు. అతడికి తన పేరంటే చాలా ఇష్టం. ఆ పేరు పెట్టినందుకు తల్లి దండ్రుల్ని కూడా ఎప్పుడూ మెచ్చుకుంటూ ఉంటాడు. ఆ విషయమే ఆమెకి చెప్పాడు.

"మీకంత అందమైన పేరు పెట్టిన మీ తల్లి దండ్రుల్ని అభినందించవలసిందే కానీ దాన్ని పెట్టబోయే ముందు వాళ్లొకసారి నిఘంటువు చూసి ఉంటే బావుండేది."

రేవంత్ తెల్లమొహం వేసి, "అంటే?" అన్నాడు.

"అదేమిటి రేవంత్? ఈ పాతిక సంవత్సరాల కాలంలో ఒక్కసారైనా మీ పేరుకి అర్థమేమిటో మీకు తెలుసుకోవాలని అనిపించలేదా?"

రేవంత్ మాట్లాడలేదు.

"తరువాత చేస్తాను. ఈలోపుగా మీ పేరు పూర్వా పరాలు కనుక్కోండి. దానిమీద చర్చిద్దాం," అంటూ ఫోన్ పెట్టేసింది.

విషయం అర్థంకాని జేమ్స్, "ఏమిటి సంగతి?" అని అడిగాడు.

"రేవంత్ అంటే అర్థం ఏమిటి?"

"ఆ మాత్రం తెలుగొస్తే సినిమాకి డైలాగులు వ్రాసుకొని బ్రతికేవాణ్ణి బ్రదర్. ఈ ఉద్యోగం చెయ్యాల్సిన ఖర్మ దేనికి."

రేవంత్ లేచి, "పద" అన్నాడు. వెంటనే ఆ విషయం కనుక్కోవాలన్నట్టు.

"ఎక్కడికి?"

"మన అడ్వర్టైజ్‌మెంట్ సెక్షన్‌కి."

కాటుక నుంచి బ్రాల వరకూ తయారుచేసిగానీ, కొని తమ బ్రాండు పేరు పెట్టిగానీ అమ్మే సంస్థ పెమన్స్‌లా ప్రాడక్ట్స్. వాటికి అందమైన పేర్లు పెట్టటానికీ, ప్రకటనలివ్వటానికీ ఒక సెక్షన్ ఉంది. ఆ సెక్షన్ హెడ్ సరళ అని ఓ అమ్మాయి. ప్రకటనల్లో బొమ్మలాగే అందంగా ఉంటుంది. వీరిద్దరినీ చూసి లేచి నిలబడి, "వెల్కమ్ సర్," అంది. పనిగట్టుకుని అసిస్టెంట్ ఛీఫ్ తన సెక్షన్‌కి రావటం ఆమెకి ఆశ్చర్యంగా ఉంది. బొమ్మలు కత్తిరిస్తున్న వాళ్లూ, డిజైన్ మేకర్సూ తమ తమ పనుల్లో నిమగ్నమై ఉన్నారు.

"నాకోసారి డిక్షనరీ కావాలి మేడమ్!" అన్నాడు రేవంత్.

ఆమె ఆశ్చర్యపోతూనే నిఘంటువు అందించింది. నిజానికి అతడు అటెండర్ని పంపించి తెప్పించు కోవచ్చు. కాని అతడు పేజీలు తిప్పుతున్న తీరు చూస్తూ ఉంటే చాలా తొందర్లో ఉన్నట్టుంది.

చూపుడు వేలితో రా... రీ... రూ... రే. దగ్గర ఆగి, ముందుకు సాగాడు.

రేక - రేచ - రేప - రేయ - రేవ

రే...వం...త్.

అతడి చెయ్యి వణికింది. అర్థం చూసి మొహం తెల్లబడింది.

స్నేహితుడి మొహంలో మారే రంగులు చూసి, "ఏమైంది గురూ," అంటూ వంగి పుస్తకంలోకి చూశాడు జేమ్స్. రేవంత్ అన్న పదానికి అర్థం చదవ గానే, చెయ్యి నోటికి అడ్డం పెట్టుకుని నవ్వసాగేడు.

ఇద్దర్నీ చూసి సరళ ముందుకొచ్చి, "ఏమైంది సార్!" అని అడిగింది. జేమ్స్ ఏదో చెప్పబోతుంటే రేవంత్ అతడిని ఆపుచేసి బలవంతంగా బైటికి లాక్కొచ్చాడు. ఇద్దరూ ఛాంబర్ వైపు వెళ్తూ ఉంటే, "ఆ అమ్మాయికి లెఖ్ఖల్లోనే కాదు, తెలుగులో కూడా ప్రవీణ్యం ఉన్నట్టుంది గురూ," అన్నాడు జేమ్స్.

రేవంత్ మొహం ఎర్రగా కందిపోయి ఉంది. మాట్లాడలేదు. ప్రస్తుతం అతడు తన పేరు మార్చుకునే విషయమై సీరియస్‌గా ఆలోచిస్తున్నాడు.

**4**


'ఇతరులు లోనికి రాకూడదు. హద్దు మీరు వారు శిక్షింపబడుదురు'.

గేటుపైన వ్రాసున్న బోర్డు ప్రక్క స్టూలు మీద కూర్చుని గూర్ఖా గోడకానుకొని నిద్రపోతున్నాడు. నిద్రా భంగం కలిగించకుండా అతడిని దాటుకుని లోపలికి వెళ్లింది సులోచన. అతడిని చూస్తే ఆమెకి ఎప్పుడూ నవ్వొస్తూ ఉంటుంది. 'నీకు జీతం ఇస్తున్నది దేనికయ్యా," అని అడుగుతే, "స్టాఫూ, ఆపరేటర్సూ తప్ప ఇంకెవర్నైనా ఇటు వెళ్లమనండి మాడమ్. పట్టుకోకపోతే అప్పుడడగండి,' అంటాడు. కానీ అప్పుడప్పుడూ పెళ్లికాని అమ్మాయిల బోయ్‌ఫ్రెండ్స్ కూడా చూసిచూడనట్టూ వదిలిపెడుతూ ఉంటాడు. అదేమిటని అడిగితే, 'మరీ రోడ్డు మీద నిలబడి నాలుగైదు గంటలు మాట్లాడుకుంటే బావోదు కదండీ. మన కాంపౌండులో తోట ఖాళీగానే ఉన్నది కదా,' అంటాడు.

టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్. ఎనిమిది అంతస్తుల భవనం.

క్రింది రెండు అంతస్థుల్లోనూ లోకల్ ఆటోమాటిక్ ఎక్స్‌ఛేంజి. తరువాత రెండు అంతస్థుల్లోనూ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులు. అయిదో అంతస్థులో ఎమర్జెన్సీ స్టాఫ్ క్వార్టర్స్, ఆరు లోకల్ సర్వీసెస్, ఏడో అంతస్థులో ట్రంక్ సర్వీసెస్. ఎనిమిదిలో ఏముందో ఆమెకు తెలీదు. ఎప్పుడూ వెళ్లలేదు.

లిఫ్ట్ దగ్గర నిలబడింది. అతి సహజంగానే అది రావడానికి అయిదు నిముషాలు పట్టింది. "హల్లో," అని వినిపిస్తే పక్కకి తిరిగి చూసింది. పక్కనే అనసూయ. నెలల పాపని ఎత్తుకుని ఉంది. సులోచన కళ్లతోనే విష్ చేసింది. లిఫ్ట్ మొదటి అంతస్థు చేరగానే అనసూయ వెళ్లి పాపని 'క్రెచ్'లో వదిలేసి వచ్చింది. ఏంచేసినా చేయకపోయినా డిపార్ట్‌మెంట్




ఉద్యోగినుల కోసం ఈ సాయం చేసింది. చాలు. చెవులు పిండి పాతిక వసూలు చేస్తే చెయ్యవచ్చుగాక. అది వేరే సంగతి.

పన్నెండు సంవత్సరాల నుంచీ సులోచన అక్కడే ఆపరేటర్‌గా పనిచేస్తోంది. కాలం గడిచేకొద్దీ తొండ ముదిరి ఊసరవెల్లి అయినా అవుతుందేమో కానీ టెలిఫోన్ ఆపరేటర్ మాత్రం ఎంత కాలమైనా ఆపరేటర్‌గానే ఉండిపోతుంది. మహా అయితే లోయర్ గ్రేడ్ సూపర్‌వైజర్ అవుతుందేమో. ఇహ ఇప్పుడిక అన్ని ఎక్సేంజీలూ కలిపేశాక హయ్యర్ గ్రేడ్ రావడం కలలోని మాట. భవిష్యత్తు లేని ఏకైక ఉద్యోగం.

కొలిమి ముందు కూర్చునే కార్మికుడు చల్లగాలి కోసం బైటకొస్తాడు. ఏకాగ్రతతో ఆపరేషన్ చేసే డాక్టరు అది పూర్తయ్యాక రిలాక్సవుతాడు. కానీ అనుక్షణమూ మిషనులాగా పనిచేసే ఆపరేటర్ తన చెవుల మీద నుంచి హెడ్‌ఫోన్స్ పక్కకి తీసి కుర్చీలోంచి లేవాలంటే, దానికి ఎంతో తతంగముంది. రోజుకి ఏడుగంటల పాటూ అలా మాట్లాడుతూనే ఉండాలి. వేళ్లు తిరుగుతూనే ఉండాలి. డయల్ తిప్పీ తిప్పీ చూపుడువేలు క్రింద గోరు దగ్గర చర్మం ఒరుసుకు పోయి రక్తప్రసరణ ఆగిపోయి కాయిలా మారుతుంది. చాలామంది ఆపరేటర్స్‌కి ఇది పైకి కనబడేది. కనపడనిది ఇంకొకటి ఉంది. నడుము నొప్పి.

రోజు తరువాత రోజు వస్తుంది. నెల తరువాత నెల గడుస్తుంది. యవ్వనం తరువాత వృద్ధాప్యం వస్తుంది. ఆ వృద్ధాప్యంలో లుంబాగో వ్యాధి వస్తుంది.

ఉద్యోగంలో చేరిన కొత్తలో డయల్ తిరుగుతున్నట్టూ, హెడ్‌ఫోన్స్ జారుతున్నట్టూ చిత్రమైన కలలొచ్చేవి. నిద్రలోనే, 'హల్లో ట్రంక్ బుకింగ్ ప్లీజ్; లోకల్ అసిస్టెన్స్ సర్,' అంటూ కలవరించేది. 'ఏమ్మా- ఏమైనా కలొచ్చిందా,' అని తట్టి లేపటానికి ఇంట్లో ఎవరూ ఉండేవారుకాదు. పని అలవాటయిన తరువాత ఆ కలవరింతలు తగ్గిపోయాయి కానీ, కొత్త అలవాటు వచ్చిపడింది. అది- చూపుడువేలు గాలిలో రింగులు తిప్పటం. రోజు ఏడు గంటలపాటు డయల్ చేసీ చేసీ, ఇంటికొచ్చిన తరువాత వంట చేసుకుంటూ కాఫీపొడి డబ్బామీదా, పుస్తకం చదువుకుంటూ పక్క మీదా చూపుడువేలుతో సున్నాలు చుట్టటం అలవాటయింది. పెళ్లికాని ముప్పై అయిదేళ్ల అమ్మాయి మాటి మాటికి అలా చూపుడువేలు ఆడించడం అపార్థాలకి దారితీస్తుందని తెలిసినా ఆ అలవాటు నుంచి ఆమె బయటపడలేకపోయింది.

ఆమెకు మగవాళ్లంటే అసహ్యం. ఈ అసహ్యం అనేది ఒక్కసారి ఉద్భవించినది కాదు. కొద్దికొద్దిగా పేరుకున్నది. దానికి చాలా కారణాలున్నాయి. ఫోన్‌లో మగకంఠాలు ఆమెలోని మృదుత్వాన్ని చంపేశాయి. స్త్రీ సహజమైన ప్రేమని సమాధి చేశాయి. 'ఈ ప్రపంచంలో అందరూ చెడ్డవాళ్లే...! కొంతమంది మంచివాళ్లు ఉండటానికి కారణం వాళ్లకి చెడిపోవటం చేతకాకపోవటమే,' అని ఎక్కడో చదివింది. ఫోన్‌లో మాట్లాడే మగవారి పట్ల ఆ విషయం నూరుపాళ్లు నిజం. ఆపరేటర్ కంఠం చెవిలో పడగానే, ఆ అమ్మాయి, 'ఈజీలీ అప్రోచుబుల్,' అనుకుంటూ సంభాషణ ప్రారంభిస్తారు. విసుగొస్తుంది. కోపమూ, నిస్సహాయుతా పెనవేసుకొంటాయి. అయినా ప్రదర్శించకూడదు.

కోడ్ ఆఫ్ కాండక్ట్.

అవతలివాళ్లు ఏది మాట్లాడినా ఓర్పుతో, సహనంతో జవాబివ్వాలని కోడ్ చెబుతుంది. ఆపరేటర్స్ తియ్యటి స్వరాన్నీ, చూపించే సహనాన్నీ, వినిపించే నవ్వునీ సబ్‌స్క్రైబర్స్ ఇంకోలా అర్థం చేసుకుంటారు. ముఖ్యంగా, ఆఫీసు రిసెప్షన్‌లో పనిచేసే మగ ఆపరేటర్లు, హోటల్స్ పనిచేసే మగ రిసెప్షనిస్టులు..! జీతం తక్కువొస్తుందనే ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ వీళ్లకి. లాడ్జర్స్ తరపునా, ఆఫీసు తరపునా మాటిమాటికీ ట్రంక్‌కాల్సూ అవీ చేస్తూ ఉండాలి కాబట్టి, ఎక్ఛేంచి అమ్మాయిలతో పరిచయం ఏర్పడుతుంది. ఒకే ఉద్యోగం చేస్తున్నామన్న మిషతో పరిచయం పెంచుకోవటం, తమ 'తక్కువ' జీతం గురించి ఏడుపు, కాసింత సానుభూతి ఆశించటం, అదిస్తే ఆపైన మరింత చనువుకోసం ప్రయత్నించటం.

లిఫ్ట్ ఆరో అంతస్థులో ఆగింది. 'వెళ్లొస్తాను,' అంది అనసూయ, ఆలోచనల్లోంచి తెప్పరిల్లి సులోచన తలూపింది. ఆమె బయటకి వెళ్లగానే లిఫ్ట్ కదిలింది. మళ్లీ ఆలోచనలు...! లిఫ్ట్ పైకి వెళ్తోంది. భవిష్యత్తు క్రింద కనపడుతోంది. ఆలోచనలు పక్కకి వెళ్తున్నాయి.

మొగవాళ్ల పట్ల సులోచనకి ఇంత అసహ్యం ఏర్పడటానికి అనసూయ జీవితం కూడా కొంత కారణం. తెలివైన అమ్మాయి. పెళ్లయ్యే సమయానికే రెండేళ్ల సర్వీసు ఉంది. భర్త అనుమానం మనిషి. ఎక్ఛేంజిలో భార్య పనిచెయ్యటం ఇష్టంలేదు. మరోవైపు ఆమె జీతం వదులుకోలేడు. త్యాగం చేస్తున్నట్లు మాట్లాడేవాడు. నైట్ డ్యూటీలు కేన్సిల్ చేసుకొమ్మనేవాడు. కుదరదని తెలిసినా బలవంతం చేసేవాడు.

కొన్ని నెలల క్రిస్తం సంఘటన. జీరో అవర్ ముందు షిఫ్ట్ రాత్రి పన్నెండింటికి ముగుస్తుంది. ఇంటికి వెళ్లలేని వారికోసం అక్కడే డార్మెటరీస్ ఉంటాయి. అదే ఎక్ఛేంజిలో శైలజ అని ఓ హుషారైన అమ్మాయి ఉండేది. వెరైటీగా ఉంటుందని జస్ట్ థ్రిల్ కోసం, గూర్ఖా కన్నుగప్పి పక్కనే ఉన్న రెస్టారెంట్‌కి టీ తాగటానికి తీసుకెళ్లింది. సెకండ్ షో నుంచి వస్తూ, భార్యని అర్ధరాత్రి రోడ్డు మీద చూచిన ఆ పురుష పుంగవుడి మనసులో అనుమానబీజం ప్రవేశించి త్వరలోనే మహావృక్షమైంది. ఆమెకి మూడోనెల. వాళ్లు

విడాకులు తీసుకొన్న రోజు సులోచన కసిగా అన్నది. "పాతివ్రత్యం అనేది నైట్ డ్యూటీలు చేస్తే పోదే. నీ మాజీ భర్తని ఒక్కసారి ఎక్సేంజికి వచ్చి 181లో కూర్చో మను. హైక్లాస్ ఫామిలీ లేడీస్ మధ్యాహ్నంపూట ఫోన్‌లో గంటల తరబడి ఎంతమంది మానసిక వ్యభిచారం చేస్తారో వినిపిస్తాను."

ఇటువంటి మనుషులు... పరిసరాలు... జీవితం... ఒంటరితనం... నిరాసక్తత... వీటన్నింటి నుంచి ఆమెకి సంతోషాన్నిచ్చేది ఆమె స్వరం. ఆమె కంఠం ఎంతో మధురం. ఫోన్లో అది మరింత తియ్యగా వినిపించి అవతలివాళ్లని ముగ్ధుల్ని చేస్తుంది. ఆమె రూపు చూడనివారు స్వరం విని పరిచయం పెంచు కోవాలనీ, పెళ్లాడాలనీ ఉవ్విళ్లూరి, ఆమెని చూసి దెబ్బ తినేవాళ్లు. దాంతో ఆమె మరింత తీయగా మాట్లాడి, ప్రపంచం మీదున్న కసిని ఈ రకంగా తీర్చుకునేది. అయితే ఆమె శాడిస్ట్ కాదు. కసి... కసి... కసి... అంతే.

లిఫ్ట్ ఏడో అంతస్థులో ఆగింది. హేండ్ బ్యాగ్ లాకర్స్‌లో పెట్టి హాల్లోకి వెళ్లింది. ఎయిర్ కండిషన్డ్ హాల్. చల్లగా ఉంది. వెళ్లి 110లో కూర్చుంది. ఎక్ఛేంజ్‌లో పనిచేసేవారికి ఏ సెక్షన్ కావలిస్తే అది ఒకప్పుడు ఇచ్చేవారు. సీనియర్సు అందరూ 181 ట్రంక్ అసిస్టెన్స్ కోరుకునేవారు. అక్కణ్ణుంచి అయితే మన క్కావల్సిన ఫోన్లు చేసుకోవచ్చు. అయితే అబ్జర్వేషన్ సెల్ మన సంభాషణ టేప్ చేసి 'మెమో' ఇచ్చే అవకాశం కూడా ఉంది. ట్రంక్ బుకింగ్ 180లో చాలా ఎక్కువ పని ఉంటుంది. అందులోనూ ఉదయం పదయిందంటే ఇక వర్షం కురిసినట్టే కాల్సు. ప్రపంచం తమ ఫోన్స్ మీద ఇంతగా ఆధారపడి ఉండటం ఆమెకి చిత్రంగా ఉంటుంది. ఒక్కసారిగా ఈ టెలిఫోన్స్ పని చేయటం మానేస్తే ఏమవుతుంది? మానవజీవితం స్థంభించిపోదూ అనుకునేది. లోకల్ అసిస్టెన్స్ 199 అయితే రోజుకి దాదాపు పదహారు వేల కాల్స్‌దాకా వస్తాయి. ఒక్కో ఆపరేటరూ గంటకి అరవై కాల్స్ అటెండ్ అవ్వాలి. అంటే నిముషానికి ఒకటి. తన కెరియర్‌లో ఆమె ఒకసారి పదిగంటల నుండి ఒంటి గంట వరకూ నాలుగువందల రెండు కాల్స్ అటెండ యింది. రికార్డు బ్రేక్ అది. మరి చూపుడువేలు కాయ గాయక ఏమవుతుంది?

అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం పెట్టబోతూ తన పేరు చూసి ఆగింది. సులోచన. అంటే మంచి కళ్లున్నది. రాజసులోచన అంటే రాజసమైన కళ్లున్నది అని అర్థం. వెళ్లి అద్దంలో తన కళ్లని చూసుకోవాలన్న కోర్కె కలిగింది. సూపర్‌వైజర్ తిడుతుందని మానేసింది.


"ఏమిటో ఆలోచిస్తున్నావ్?"

ఆమె ఉలిక్కిపడి, "ఏంలేదు," అంది పని ప్రారంభిస్తూ. ఏడు గంటలా ఇరవయ్ నిముషాల షిఫ్ట్. గుర్తు ఉంచుకునే గతంలేదు. వర్తమానంలో ఉండదు. రోజు గడుస్తుంది. భవిష్యత్తు గతం అవుతుంది.

మేడమ్. దిసీజ్ టూ ఫైవ్ టూ సిక్స్ వన్టూ ఫోర్. బొంబాయి కాల్ బుక్ చేసి రెండు గంటలయింది. పొజిషన్ చెపుతారా... మేడమ్ కదిరి మెట్ల లైన్స్ ఎలా ఉన్నాయి... ఎస్.టి.డి సంగతి ఎవర్ని కనుక్కోవాలి మేడమ్.

నిరాసక్తంగా. నిర్లిప్తంగా. నిర్వేదంగా... 'ఇంకో రోజు మొదలవ్వబోతుంది,' అనుకుంటూ ఆమె పొడర్ ఆన్ చేసింది. ఆరోజు అన్ని రోజులలాంటిది కాదనీ, ఒక కొత్తదనం రాబోతూందనీ ఆమె ఆ క్షణం ఊహించ లేదు.


*(ఇంకా ఉంది)*



జ్ఞాపకాలు

* ఎ. జగన్నాథశర్మ

# తులసికోట: గోవ్యాఘ్ర సంవాదం



కార్తీకం, మార్గశిరం, పుష్యం, మాఘం... ఈ నాలుగు నెలలూ అమ్మ తులసికోట దగ్గరే ఎక్కువగా గడిపేది. తెల్లారుజామున ఎప్పుడు లేచేదో ఏమో! నేను లేచే సరికి తులసికోట చుట్టూ దీపాలు వెలుగుతూ ఉండేవి. బంగారు రంగులో కోట మెరిసిపోయేది.

ఓం తులసీదేవ్యై చ విద్మహే
విష్ణుప్రియాయై
చ ధీమహి తన్నో వృందా
ప్రచోదయాత్!

తులసి గాయత్రీమంత్రంతో అందరినీ అమ్మ మేల్కొలిపేది. నూట ఎనిమిదిసార్లు గాయత్రిని పఠించేదమ్మ. తర్వాత శ్రీతులసి స్తోత్రాన్ని చేసేది.

నమస్తులసి కల్యాణి నమో
విష్ణుప్రియే శుభే
నమో మోక్షప్రదే దేవి నమః
సంపత్ప్రదాయికే!

అనేది. ఆ తర్వాత గోవ్యాఘ్ర సంవాదాన్ని పాటగా వినిపించేది. ఆ పాటంటే నాకు చాలా ఇష్టం. అడవిలో తనకి చిక్కిన గోవును పులి తింటా నంటుంది. తిందూగాని, ముందు నా బిడ్డకి పాలిచ్చి రానీ అంటుంది గోవు. పులిని ప్రాధేయపడుతుంది. బాగా ఆకలి మీద ఉన్నాను, ఇచ్చిన మాట నిల బెట్టుకో! తప్పుగా ప్రవర్తించకు! వెళ్లిరా అంటుంది పులి. బిడ్డను చేరుకుంటుంది గోవు. బిడ్డకి పాలిచ్చి, దానికి జాగ్రత్తలు చెబుతుంది. తర్వాత

సాటి గోవుల్ని తన బిడ్డని దయతో చూడమని వేడుకుని, పులిని చేరుకుంటుంది గోవు. చేరుకుని తనని తినమంటూ...

*అన్నరావో! పులీ రావో!*
*ఆకలంటే దోషమొచ్చును!*
*పచ్చికండలు, పచ్చినెత్తురు*
*గుక్కనిండా తినుర అన్నా!*

అంటూ చాలవంటే... మూపుమీది కండలు ఉన్నాయి, పొందికగా ఉన్నాయి. కమ్మగా తినమంటుంది. అమ్మ గొంతులో ఆ పాట నన్ను కదలించి వేసేది. కన్నీరు పెట్టించేది. చెప్పేది సూటిగా చెప్పాలి. బొమ్మ కళ్లకు కట్టాలి అనేదానికి ఇంతకుమించిన కథనరీతి లేదనిపించింది. కథను చెప్పే తీరూ, సన్నివేశాన్ని దృశ్యమానంచేయడం ఇక్కణ్ణుంచే నేర్చుకున్నాను నేను. నా అభ్యాసాన్ని పక్కనపెడితే... అసలు ఈ గోవ్యాఘ్ర సంవాదం ఎవరు రచించారు? ఎందులోనిది ఈ కథ అని వెదికితే... చాలా విషయాలు తెలిశాయి.

పదహారవశతాబ్దంలో వచ్చిన కథాకావ్యాలలో భోజరాజీయం ప్రముఖమైనది. దీనిని అనంతామాత్యుడు రచించాడు. సర్పతి అనే సిద్ధుడు, భోజరాజుకి వినిపించిన కథల సమాహారమే భోజరాజీయం. ఇది ఏడు ఆశ్వాసాల కథాకావ్యం. మా అమ్మ పాడిన గోవ్యాఘ్ర సంవాదం కథ ఈ కావ్యంలోనిదే! అయితే ఇది పద్యకావ్యం. దీనిని పాటగా మలిచినవారు ఎవరన్నది తెలుసుకోలేకపోయాను. అమ్మను అడిగినా, లాభంలేకపోయింది.

పాటగా రాసిందెవరో తెలీదురా! మా అమ్మ పాడేది. నేను విన్నాను, నేర్చుకున్నాను, పాడుతున్నాను అన్నదంతే! ఈ కథకు సంబంధించి ఓ పద్యం తెలుసన్నది. చెప్పిందిలా.

*ఆడకు మసత్య భాషలు*
*కూడకు గొరగాని వాణి గొంకక యేరు లే*
*గ్గాడిన నెదురుత్తర మీ*
*జూడకు విని వినని వాణి చొప్పున జనుమీ!*

దీని అర్థం ఏమిటో తెలుసా? అసత్యాలు మాట్లాడ కూడదు. అక్కరకురానివారితో స్నేహం కూడదు. నీకు హాని కలిగించే మాటలు ఇతరులు మాట్లాడుతుంటే... భయపడక వినీ వినట్టుండాలి. అడిగితే ఎదురుజవాబు చెప్పకుండా అక్కణ్ణుంచి వెళ్లిపోవాలి.

మీ పెద్దన్నయ్యకి నాగార్జునసాగర్‌లో ఉద్యోగం వచ్చినప్పుడు, వాడక్కడ ఒంటరిగా ఉండాల్సి రావడంతో... మీ నాన్నగారు ఈ పద్యం వాడికి వినిపించి, అర్థాన్ని విడమరిచారు అన్నది అమ్మ.

వ్యక్తిత్వ వికాసం, టొప్పీ టొపారం అంటూ ఆంగ్లం నుంచి అనేక వందల పుస్తకాలు తెలుగులోకి అనువాదం అవుతున్నాయి. ప్రచురణకర్తలు కూడా వాటినే ప్రధానంగా ప్రచురిస్తూ వస్తున్నారు. అందులో ఉన్నదేమిటో... మన కావ్యాల్లో లేనిదేమిటో నాకు ఈనాటికీ అర్థంకాదు. సరళ వ్యావహారికంలో రాస్తే దేనినయినా పాఠకులు చదువుతారు. మూలాన్ని తెలుసుకోవాలంతే!

అదలా ఉంచితే ఇంట్లో ఈ తులసికోట ఎందుకు? ఈ పాటలూ, స్తోత్రాలూ దేనికి? ఓసారి అమ్మను అడిగాను.

"ఎందుకంటే...తులసి ఇంట్లో ఉండడం చాలా మంచిదిరా! అది జలుబు, దగ్గు, ఫ్లూ... ఇంకా అనేక రకాల రోగాలను పోగొడుతుంది. గాలిని శుద్ధిచేస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇంట్లోని వారికి పిచ్చి పిచ్చి ఆలోచనలు రానివ్వదు. మంచి ఆలోచనలు కలిగిస్తుంది. డబ్బుకి కూడా కొదవ ఉండదంటారు. అదృష్టాన్ని తెస్తుందిరా! నరఘోషను అడ్డుకుంటుంది. కుటుంబ సంబంధాలు బాగుంటాయి. ఒక మొక్క ఇంత మేలు చేస్తూ ఉంటే... దానికి కోట కట్టడం, దానిచుట్టూ ప్రదక్షిణ చెయ్యడం, దాన్ని కీర్తించడంలో తప్పు ఉందంటావా? ఆలోచించు," అన్నది అమ్మ.

అప్పుడు అమ్మ చెప్పినా పెద్దగా ఆలోచించ లేదు, ఇప్పుడు ఆలోచిస్తూ ఉంటే... ఇవన్నీ గుర్తుకొచ్చాయి. మొన్న పున్నమికి మా శ్రీమతి గుప్పెడు ఒత్తులు వెలిగించి, తులసికోట దగ్గర కూర్చుని దానిని స్తుతిస్తూ ఉంటే... అమ్మా, తులసికోటా, గోవ్యాఘ్ర సంవాదమూ దృశ్యాలు దృశ్యాలుగా కదలాడాయి.

కొన్ని కథలూ, పాటలూ అంతే! గుండెల్ని కెలికేస్తాయి.

# Merry Christmas




Photo: Sri Atluri


ONE OF A KIND, WORLD-CLASS
VILLA PROJECT AT THE MOST EMERGING
LOCATION, KAPULUPPADA, VISAKHAPATNAM.
JUST 7 KMS FROM IT HUB
₹3.1 cr* onwards
Possession by April 2024
62 High-end villas
Villas ranging from 4,002 sq. ft. to 7,435 sq. ft.
11 Acres, 73% Green & open spaces
Tennis, Basket ball, Shuttle courts & Cricket pitch
32,000 sq. ft. clubhouse
Play areas & Outdoor fitness station
*T&C Apply
Scan the code to download our brochure
For more details contact
+91 96903 88888
Kapuluppada, Visakhapatnam
Contact@villaasam.com
Visit www.villaasam.com
VILLAASAM
BY
AUGMENTED REALTY



జలపతి & శ్రీ అట్లూరి

# భయపెడుతున్న హీరోలు... సినిమాలను ఆపేస్తున్న నిర్మాతలు

హీరోల పారితోషికాలు ఎప్పుడూ పెరుగుతూనే ఉంటాయి. వేసవిలో కరెంట్ బిల్లు కన్నా భారీగా హీరోల పారితోషికాల మీటర్ తిరుగుతుంది అనేది సత్యం. కరోనా అనంతర పరిస్థితుల్లోనూ మార్పు ఏమి రాలేదు. కరోనా సంక్షోభం తర్వాత తెలుగు నిర్మాతలకు ఓటిటి మార్కెట్ కలిసొచ్చింది. అక్కడి నుంచి భారీ మొత్తంలో డబ్బు వచ్చింది. దాంతో, హీరోలు నిర్మాతల నుంచి మరింతగా ముక్కుపిండి వసూలు చెయ్యడం మొదలుపెట్టారు. హిందీ డబ్బింగ్ మార్కెట్, ఓటిటి రైట్స్, ఓవర్సీస్ మార్కెట్ పెరిగాయి అంటూ థియేటర్ల నుంచి డబ్బులు పెద్దగా రాకపోయినా పలువురు హీరోలు తమ పారితోషికాలను ఈ రెండేళ్లలో ఇబ్బడి ముబ్బడిగా పెంచుకుంటూ పోయారు.

అయితే, ఒక 'ఝలక్' తగిలేంతవరకే ఏ సంబడం అయినా. అదే జరిగింది ఇప్పుడు.

తాజాగా హిందీ డబ్బింగ్ మార్కెట్ పడిపోయింది. ఓటిటి సంస్థలు పెద్ద సినిమాలకి ఇచ్చే డబ్బులు తగ్గలేదు కానీ కొన్ని సినిమాలకే భారీ మొత్తాలు వస్తున్నాయి. మిగతా వాటిని అస్సలు కొనడమే లేదు. ఇక శాటిలైట్ రేట్లు మాత్రం మొత్తంగా పడిపోయాయి. దాంతో, సినిమా ఇండస్ట్రీలో భయం మొదలైంది. నిర్మాణ సంస్థలు ఇప్పుడు ఆచితూచి వెళుతున్నాయి. అయినా ఒక్క హీరో కూడా పారితోషికం ఒక్క రూపాయి తగ్గించలేదు.

కానీ, ధైర్యం చేసి కొన్ని నిర్మాణ సంస్థలు, నిర్మాతలు అంత మొత్తం ఇవ్వలేము అని హీరోకి చెప్తున్నారు. ప్రకటించిన సినిమాలను కూడా ఆపేస్తున్నారు. వరుస ఫ్లాపులు ఇచ్చిన రవితేజ తన పారితోషికాన్ని తగ్గించకపోగా మరింత ఎక్కువ డిమాండ్ చేస్తున్నాడు. దాంతో అగ్ర నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఇటీవల ఘనంగా ప్రారంభించిన సినిమాని ఆపేసింది.

### పక్కన పెట్టడమే మార్గం

రవితేజ-గోపీచంద్ మలినేని సినిమాని ధైర్యంగా ఆపేసింది మైత్రి సంస్థ. ఇక మరో అగ్ర నిర్మాత దిల్ రాజు కూడా మెగాస్టార్‌తో చెయ్యాలనుకున్న ఆలోచనని తాజాగా విరమించారు. మెగాస్టార్ చిరంజీవి కూడా గత చిత్రానికి తీసుకున్న దానికన్నా అదనంగా 15 కోట్లు అడిగారట. దాంతో దిల్‌రాజు ప్రస్తుతం ఆ ఆలోచన పక్కన పెట్టారు.

మైత్రి నవీన్‌లాగే అమెరికా నుంచి వచ్చిన టీజీ విశ్వప్రసాద్ తెలుగు సినిమా పరిశ్రమలో అగ్ర

నిర్మాతగా ఎదిగారు. ఆయన నెలకొల్పిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ చాలా సినిమాలు ప్రకటించారు. ఇప్పుడు అందులో సగం పక్కన పెట్టారు.

నాని-తమిళ దర్శకుడు కాంబినేషన్‌లో అనుకున్న సినిమా కూడా బడ్జెట్ కారణాల వల్లే ఇంకా మొదలుకావడం లేదు. అవుతుందో లేదో చెప్పలేని పరిస్థితి. ప్రస్తుతం నిర్మాతల్లో భయం మొదలైంది. దానికి కారణం... థియేటర్ల నుంచి ఆదాయం బాగా తగ్గింది. గత రెండేళ్లు థియేటర్ల నుంచి ఎంత వచ్చినా ఫర్వాలేదు ఓటిటి, హిందీ రైట్స్‌తో పుల్లుగా లాభాలు గడించొచ్చు అనే ధీమాలో ఉండేవాళ్లు నిర్మాతలు. అలా సంపాదించుకున్నారు కూడా.

అయితే, నిర్మాతలు లాభాలు చూస్తున్నారు అని చెప్పి హీరోలు అమాంతం రేట్లు పెంచుకుంటూ వస్తున్నారు. ఇప్పుడు ఓటిటి, హిందీ డబ్బింగ్ రైట్స్ నుంచి ఆదాయం పడిపోయింది. థియేటర్ల ఆదాయం పెరగట్లేదు. హీరోల 'భారీ'తోషికాలు కొండలా మీద పడుతున్నాయి. అందుకే నిర్మాతలు బెంబేలెత్తుతున్నారు.

### సీనియర్ హీరోలదీ అదే వరస

నందమూరి బాలకృష్ణ ఈమధ్య కాలంలో తన పారితోషికాన్ని బాగా పెంచారు. మొన్నటివరకు 15 కోట్లలోపు రెమ్యూనరేషన్ తీసుకునే ఈ హీరో, ఇప్పుడు తీసుకుంటున్న మొత్తం అక్షరాలా 27 కోట్లు. నిజానికి ఇదేదో దశలవారీగా పెరిగిన మొత్తం కాదు. అమాంతం పెంచిన మొత్తం. ఎందుకంటే, *అఖండ* సినిమా ముందువరకు బాలయ్య తీసుకునే పారితోషికం 12 కోట్ల రూపాయలకు అటుఇటు మాత్రమే. *అఖండ* ఎప్పుడైతే హిట్టయిందో, ఆ వెంటనే తన పారితోషికాన్ని 15 కోట్ల రూపాయలకు చేర్చారు. *భగవంత్ కేసరి* విజయం, అన్ స్టాపబుల్ షో తర్వాత ఇప్పుడు తన కొత్త సినిమా కోసం ఏకంగా 27 కోట్ల రూపాయలు అందుకుంటున్నారు.

అటు మెగాస్టార్ చిరంజీవి సంగతి అందరికీ తెలిసిందే. మొన్నటివరకు 50 కోట్ల రూపాయల



అందుకునేవారు చిరంజీవి. వాల్తేరు వీరయ్య కోసం చిరంజీవి తీసుకున్న మొత్తం 50 కోట్ల రూపాయలు. ఆ తర్వాత *భోళాశంకర్‌*కు కూడా అంతే మొత్తం తీసుకున్నారు. అయితే ఆ సినిమా దారుణ పరాజయం చూసింది. అయినప్పటికీ చిరంజీవి తగ్గలేదు. తన కొత్త సినిమాకు ఏకంగా 65 కోట్ల రూపాయలు తీసుకున్నట్టు మాట వినిపిస్తోంది. వశిష్ఠ దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ బ్యానర్ పై ఈ సినిమా తెరకెక్కుతోంది. దాదాపు ఇంతే మొత్తాన్ని ఈమధ్య దిల్ రాజు సినిమాకోసం కూడా చిరంజీవి అడిగినట్లు తెలుస్తోంది. దీంతో దిల్ రాజు ఆ ప్రాజెక్ట్ నుంచి వెనక్కు తగ్గారని సమాచారం.

ఇక సీనియర్లలో నాగార్జున, వెంకటేశ్ కూడా ఏమాత్రం తగ్గడం లేదు. వెంకటేష్ అయితే మరింత దూకుడు ప్రదర్శిస్తున్నారు. సైంధవ్‌తో తన కెరీర్‌లోనే భారీ పారితోషికం అందుకున్న ఈ నటుడు, ఆ సినిమా ఫలితం కోసం చూస్తున్నారు. సైంధవ్ హిట్ అయితే కొత్త ఏడాదిలో వెంకీ పారితోషికం మరో 20 కోట్లు దాటేలా ఉంది. ఇంతకుముందు ఆయన పది కోట్లు తీసుకునేవారు. నాగార్జున సంపాదన తక్కువేం కాదు. *బంగార్రాజు* హిట్టయిన తర్వాత తన రేటును 20శాతం సవరించిన నాగ్ కూడా ప్రస్తుతం 15 కోట్లు తీసుకుంటున్నారు. కానీ నాగార్జున ఇటీవల నటించిన ప్రతి సినిమా నిర్మాతకు 15 నుంచి 20 కోట్ల నష్టాన్ని

మిగిల్చింది. జనవరిలో విడుదల కానున్న నా సామిరంగ సక్సెస్ అయితే నాగ్ పారితోషికం అమాంతం పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

ధమాకా మినహాయిస్తే, రవితేజ ఈమధ్య కాలంలో నటించిన సినిమాలన్నీ ఫ్లాప్ అయ్యాయి. అయినప్పటికీ రవితేజ తన రేటు తగ్గించలేదు. ఈ రెండేళ్లలో రవితేజ రెమ్యూనరేషన్ 17 కోట్ల రూపాయల నుంచి అమాంతం 27 కోట్ల రూపాయలకు చేరింది. టైగర్ నాగేశ్వరరావు దారుణంగా పరాజయం పాలైంది. దాంతో ఆయన తన రేట్ తగ్గిస్తారు అని అనుకున్నారు. కానీ తను అడిగినంత రెమ్యూనరేషన్ ఇస్తున్న నిర్మాణ సంస్థలకు మాత్రమే సినిమాలు చేస్తాను అని పట్టు బడుతున్నారు. దాంతో మైత్రి సంస్థ తప్పుకొంది.

మొన్నటివరకు తక్కువ మొత్తంలో తీసుకున్న ఈ హీరోలు, ఇప్పుడు తమ రేట్లు సవరించారు. స్టార్ హీరోల రేంజ్‌లో కాకపోయినా, కుర్ర హీరోలకు ఏమాత్రం తీసిపోకుండా భారీగానే అడుగుతున్నారు.

### స్టార్ హీరోల రేట్లు చుక్కల్లోనే

ఇక స్టార్ హీరోల విషయానికొస్తే, ప్రస్తుతం భారీ పారితోషికంతో ప్రభాస్ అందరికంటే ముందున్నారు. కేవలం టాలీవుడ్‌లోనే కాదు, ఇండియాలోనే భారీ పారితోషికం తీసుకుంటున్న హీరోల్లో ఒకరిగా ప్రభాస్ రికార్డ్ సృష్టించిన విషయం తెలిసిందే. ఒక్కో సినిమాకు ఈ హీరో 125 కోట్ల రూపాయలు అందుకుంటున్నారు. ఆదిపురుష్, సలార్, కల్కి సినిమాలకు ఇతడు తీసుకున్న పారితోషికం ఇదే. త్వరలోనే థియేటర్లలోకి రాబోతోంది సలార్ సినిమా. అయితే, *బాహుబలి 2* తర్వాత ప్రభాస్ నటించిన ఒక్క సినిమా కూడా థియేటర్లలో ఆడలేదు. అయితే, ప్రభాస్‌కి మార్కెట్ ఉన్న మాట వాస్తవమే. 125 కోట్ల పారితోషికం ఇచ్చి ఆయనతో సినిమాలు తీస్తే నిర్మాతలు గ్యారెంటీగా లాభాలు చూడగలరు అని చెప్పలేని పరిస్థితి. అదే నిర్మాతల్లో భయం మొదలైంది.

మహేష్‌బాబు కూడా ప్రస్తుతం 80 కోట్ల రూపాయలు తీసుకుంటున్నారు. సక్సెస్, ఫ్లాప్‌తో సంబంధం లేకుండా తన పారితోషికం పెరుగుతోందని ఓపెన్‌గా చెప్పిన మహేష్‌బాబు, సినిమా సినిమాకు తమ రేటును సవరిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం సెట్స్ పై ఉన్న *గుంటూరు కారం* సినిమా కోసం మహేష్ 80 కోట్ల రూపాయలు తీసుకున్నారు. దీని తర్వాత రాజమౌళి దర్శకత్వంలో మూవీ చేయబోతున్నారు మహేష్. ఈ సినిమాకు 100కి పైగా తీసుకుంటారు అనేది సమాచారం.

ఎన్టీఆర్ కూడా రేటు పెంచారు. ఆర్ఆర్ఆర్ తర్వాత ఆచితూచి సినిమాలు చేస్తున్న తారక్ క్రేజ్ పెంచుకోవడంతోపాటు, పారితోషికం విషయంలో ఏమాత్రం వెనక్కు తగ్గడంలేదు. కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమా చేస్తున్న తారక్, ఆ మూవీకి 80 కోట్ల రూపాయలు తీసుకున్నట్టు తెలుస్తోంది. అలాగే, హిందీలో ఒక సినిమా ఒప్పుకున్నారు. *వార్ 2* అనే ఆ సినిమాలో ఎన్టీఆర్ హీరో కాదు. అయినా దానికి కూడా 50 కోట్లు అడిగారు.

రామ్‌చరణ్ నిర్మాణంలో భాగస్వామిగా ఉండట్లేదు కానీ పారితోషికం మాత్రం బాగానే డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం సెట్స్ పై ఉన్న గేమ్ ఛేంజర్ సినిమా కోసం ఆయన కూడా 50 కోట్ల రూపాయలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమా తర్వాత బుచ్చిబాబు దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నారు



చరణ్. ఆ సినిమాకోసం ఆయన 60కోట్ల రూపాయలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. గేమ్ ఛేంజర్ రిజల్ట్ బయటకు రాకముందే, చరణ్ ఇలా తన పారితోషికాన్ని సవరించడం హాట్ టాపిక్‌గా మారింది.

## యువ హీరోలతోనూ ఇదే సమస్య

నాని మంచి నటుడు. అందరూ ఇష్టపడుతారు. కానీ నానికి విజయాల శాతం సాధారణంగానే ఉంది. అన్ని సినిమాలు ఆడుతున్నాయి. కానీ నిర్మాతకు మాత్రం గిట్టుబాటు కావడంలేదు. నాని సినిమాల నిర్మాణ బడ్జెట్ భారీగా పెరిగింది. అందులో నాని పారితోషికమే 40 శాతం ఉంది. తాజాగా హాయ్ నాన్న సినిమాతో థియేటర్లలోకి వచ్చాడు నాని. ఈ సినిమా కోసం తన కెరీర్‌లోనే అత్యధిక పారితోషికం అందుకున్నారట నాని. అది దాదాపు 25 కోట్లు అని టాక్. దసరా సినిమా నాని కెరీర్‌లో అతిపెద్ద హిట్. కానీ దానికి పెట్టిన ఖర్చు కూడా ఘనమే. దాంతో నిర్మాతకు గిట్టుబాటు కాలేదు. అయినా, నాని మీటర్ 15 కోట్ల నుంచి 25 కోట్లకు పెరిగింది.

ఇక విజయ్ దేవరకొండ కూడా తన పారితోషికాన్ని ఏమాత్రం తగ్గించలేదు. లైగర్ వంటి భారీ ఫ్లాప్ తర్వాత, ఖుషితో ఓ మోస్తరు విజయాన్ని దక్కించుకున్న ఈ హీరో ప్రస్తుతం సినిమాకు 25 కోట్లు తీసుకుంటున్నాడు. ఈ హీరో సినిమాలకు ఓటీటీ రైట్స్ రూపంలో భారీగా ఆదాయం వస్తోంది. విజయ్ దేవరకొండ రెమ్యూనరేషన్ తగ్గకపోవడానికి ఇదొక కారణం. కానీ ఓటిటి రైట్స్ తగ్గితే విజయ్‌తో తీసే నిర్మాతలకు కూడా ఇబ్బందే. ప్రస్తుతం అతని సినిమాలు థియేటర్లలో ఫ్లాప్ అయినా నిర్మాతలు నష్టాల్లో ఉండడం లేదు.

తాజాగా పాన్ ఇండియా స్టార్ అయ్యాడు నిఖిల్. కార్తికేయ-2 సినిమా అతడికి దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ ఘనతను క్యాష్ చేసుకునే పనిలో పడ్డాడు ఈ హీరో. అయితే అతడు నటించిన స్పై సినిమా ఫ్లాప్ అవ్వడంతో క్రేజ్ కాస్త తగ్గింది. ఇంతకు ముందు 4 కోట్లు తీసుకున్న ఈ హీరో ఇప్పుడు 10 కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తున్నాడట.



హీరో నాగచైతన్య కూడా తాజాగా తన పారితోషికాన్ని సవరించాడు. ప్రస్తుతం ఒక్కో సినిమాకు అటు ఇటుగా 9 కోట్ల రూపాయలు తీసుకుంటున్నాడట ఈ హీరో. గీతా ఆర్ట్స్ బ్యానర్ పై తండేల్ అనే సినిమాకోసం ఈ హీరో తీసుకున్న మొత్తం ఇది. దూత అనే వెబ్ సిరీస్‌లో నటించినందుకు ఆయన ఏకంగా 12 కోట్లు తీసున్నట్టు తెలుస్తోంది. చైతన్య నటించిన మూడు సినిమాలు నష్టాలు చూడడం అర్థం చేసుకోవాల్సిన విషయం. అయినా రేట్ పెంచడం విచిత్రమే.

అటు శర్వానంద్ కూడా చాన్నాళ్ల తర్వాతొచ్చిన విజయాన్ని క్యాష్ చేసుకునే పనిలో పడ్డాడు. ప్రస్తుతం 4 కోట్ల రేంజ్‌లో ఉన్న ఈ హీరో, ఈ ఏడాది తన పారితోషికాన్ని 8 కోట్లకు చేర్చినట్టు తెలుస్తోంది.

## భయపెడుతోన్న భవిష్యత్

ఇలా ప్రతి హీరో రెండేళ్ల క్రితం తీసుకున్న డబ్బుకి 50 నుంచి 70 శాతం అదనంగా ఇప్పుడు పొందుతున్నారు. అందుకే, నిర్మాతకు ఖర్చు పెరిగింది. ఇప్పుడు 'ఇతర ఆదాయాలు' తగ్గేసరికి నిర్మాతలు భయపడుతున్నారు. పెద్ద హీరో, మిడ్ రేంజ్ హీరో సినిమా తమ ఖాతాలో ఉంటే తమ సంస్థకు ఒక 'విలువ' ఉంటుంది అనుకునే నిర్మాతలు మాత్రమే ఇప్పుడు సినిమాల నిర్మాణం కొనసాగిస్తున్నారు. కానీ పెద్ద నిర్మాతలు, ఇతర నిర్మాణ సంస్థలు మాత్రం 'కరెక్షన్'కి సిద్ధం అయ్యారు.

CURIE LEARNING
*learning with the leader ...*

# WE ARE LOOKING
## for FRANCHISEE PARTNERS



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

### OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**